ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

శనివారం, మార్చి 15, 2025 | సంపుటి - 20 | సంచిక 164 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# జన్మతఃపౌరసత్వం రద్దు వ్యవహారం



## ఫెడరల్ కోర్టు తీర్పుపై సుప్రీంకు ట్రంప్

వాషింగ్టన్ : జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..? కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో 2లో

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

## స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

హైదరాబాద్ :

స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. మిగతా 2లో



**చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు.**

# 15 నుంచి ఒంటిపూట బడులు



హైదరాబాద్ : తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2లో

# ఢిల్లీచుట్టూ ప్రదక్షిణలుచేసినా రూపాయి తేలేదు

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

## రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేక పోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభి . వృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు.**



హైదరాబాద్ : రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. 2లో

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

## బిసి నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు

## జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?



న్యూఢిల్లీ : తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తు న్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. 2లో



2

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల


- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



2

హైదరాబాద్ : పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు



- పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
- వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
- నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
- పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి : ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. మిగతా 2లో



# దేశమంతటా వైభవంగా హోలీ వేడుకలు

## సంభాల్‌లో 46 ఏళ్ల తరవాడ సంబరాలు

లక్నో : దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగులకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మిగతా 2లో

# జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

# 15 నుంచి ఒంటిపూట బడులు

12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

# దేశమంతటా వైభవంగా హోలీ వేడుకలు

మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్స్‌లు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.

# పాక్ మసీదులో పేలుడు

## పలువురికి గాయాలు

ఇస్లామాబాద్ : బలోచిస్థాన్‌లో బీఎల్ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబర్ ఫఖ్తూంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు.గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్కాని సెమినరీ జరుగుతుండగా ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ-ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్కాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

**సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం**

**టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం**

**బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక**



తిరుమల : తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతి నిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే



పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# రేవంత్ రెడ్డిది దుష్టపాలన

## సబితా ఇంద్రారెడ్డి విమర్శలు

రంగారెడ్డి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమ్జ్గ÷న్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

## జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి : బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

కుంచనపల్లి జాతీయరహదారిపై ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

భీమవరం,మార్చి14(ఆర్ఎన్ఎ): పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రకవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమారై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

# బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

## అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లి : ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

## బాలయ్య ఇంటిముందు కారు బీభత్సం

హైదరాబాద్ : నగరంలోని జూబ్లీహిల్స్‌లో సినీనటుడు బాలకృష్ణ ఇంటి వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్-1 లో బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్ పైకి శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు వేగంతో దూసుకెళ్లి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమైంది. అ

# ఎంఎస్‌యుడిని నివారించే జన్యుథెరపీ



మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అనేది బలహీనపరిచే, వారసత్వంగా వచ్చే అరుదైన జన్యుపరమైన రుగ్మత. ఇది శరీరంలోని అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితికి దారితీస్తుంది. అందువల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతాయి. ఈ పరిస్థితిని వెంటనే గుర్తించి వైద్య చికిత్స అందించగలిగితే ఫరవాలేదు. లేకుంటే కాలేయ మార్పిడి వరకు దారి తీయడమే కాదు, ప్రాణాంతకం కూడా కావచ్చు. ఈ జన్యుపరమైన రుగ్మత నివారణకు జన్యుపరమైన చికిత్సను శాస్త్రవేత్తలు కనుగొనగలిగారు. ఈ విధమైన రుగ్మతతో జన్మించిన ఆవుదూడలో ప్రయోగాత్మకంగా జన్యుపరమైన చికిత్స చేసి ప్రాణాంతక లక్షణాలు పునరావృతం కాకుండా కాపాడగలిగారు. పాలు, మాంసం, గుడ్లు వంటి ప్రొటీన్లు అత్యధికంగా ఉండే ఆహారాల్లో ఇవిల్యూసిన్, ఐసోలూసిన్, వాలైన్ వంటి అమినో ఆమ్లాలను విచ్ఛిన్నం చేయడానికి బిసికెడిహెచ్ కాంప్లెక్స్ ఎంజైములు అవసరం. ఈ ఎంజైములు శరీరంలో తయారయ్యేలా బిసికెడిహెచ్ఎ, బిసికెడిహెచ్‌బి లేదా డిబిటి అనే మూడు జన్యువులు సంకేతాలు అందిస్తుంటాయి. అలాంటి ఈ మూడు జన్యువుల్లో ఉత్పరివర్తనాలు సంభవిస్తే ఎంజైముల కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతుంటాయి. ఈ విధమైన రుగ్మత వారసత్వంగా సంక్రమించే అవకాశం ఉంటుంది. ఈ రుగ్మతనే మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అని అంటారు. ఇప్పుడు శాస్త్రవేత్తలు కనుగొన్న జన్యుపరమైన చికిత్స రెండు రకాల క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ రోగులకు ముందు ఆదుకునే అవసరం కలుగుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధికి పరిమితమైన చికిత్స అవకాశాలు ఉంటున్నాయి. బ్రాంచ్డ్ చైన్ ఆల్ఫాకీటో యాసిడ్ డీహైడ్రోజినేస్ కాంప్లెక్స్ ప్రొటీన్ సబ్‌యూనిట్‌లను క్రోడీకరించే మూడు జన్యువుల్లోని ఉత్పరివర్తనాల నుంచి క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ పుడుతుంది. ఈ వ్యాధి లక్షణాలున్న వారికి తక్కువ ప్రొటీన్లు కలిగిన ఆహారం ఇస్తుంటారు. చివరికి నాడీ సంబంధిత రుగ్మతలు, మెదడు దెబ్బతినే ప్రాణాంతకమైన పరిస్థితులు ఏర్పడతాయి. రెండు రకాల క్లాసిక్ ఎంఎస్‌యుడి వ్యాధికి కొత్త జన్యు చికిత్స ప్రత్యామ్నాయం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్శిటీ ఆఫ్ మాసాచుసెట్స్ చాన్ మెడికల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ జియామింగ్ వాంగ్ బృందం ఈ కొత్త జన్యుపరమైన చికిత్సపై ప్రయోగాలు చేశారు. అడినో అసోసియేటెడ్ వైరస్ వెక్టర్స్‌ను ఉపయోగించి బిసికెడిహెచ్ఎ, బిసికెడిహెచ్‌బి అనే క్రియాత్మకమైన జన్యుకాపీలు రూపొందించగలిగారు. జన్యు చికిత్స ప్రకారం ఎలుకలోని ప్రాణాంతక కణాలను తొలగించి మేలు చేకూర్చే కణాలను చేర్చగలిగారు. బిసికెడిహెచ్ఎ, లేదా బిసికెడిహెచ్‌బి అనే నిర్దిష్ట జన్యువు లోపంతో జన్మించిన ఎలుకలో ప్రత్యామ్నాయ జన్యువును చేర్చి ఎలుకకు ప్రాణగండం తప్పించగలిగారు. ఒక వ్యవసాయ క్షేత్రంలో క్లాసిక్ ఎమ్ఎస్‌యుడితో కొన్ని కొత్త ఆవుదూడలు చనిపోతుండడాన్ని గమనించగలిగారు. తమ జన్యుచికిత్స విధానం కింద సింగిల్ డోస్‌తో బొవిన్ జీనోమ్ ప్రకారం జన్యుక్రమబద్ధీకరణ చేయగలిగారు. ఈ ప్రక్రియతో రెండేళ్ల తరువాత ఆ ఆవుదూడ బాగా వృద్ధి చెందింది. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోగలిగింది. ఎంఎస్‌యుడి అనేది వారసత్వంగా సంక్రమిస్తుంది. తల్లిదండ్రుల్లో పరివర్తన చెందిన జన్యువులు ఉంటే ఎంఎస్‌యుడి లక్షణాలున్న బిడ్డలు పుడతారు. ఇలాంటి లక్షణాలున్న శిశువులు పుట్టిన కొన్ని రోజుల్లోనే ఈ వ్యాధి లక్షణాలు బయటపడుతాయి. ప్రపంచ వ్యాప్తంగా 185000 జననాల్లో ఒకరికి ఎమ్ఎస్‌యుడి వస్తుందని అంచనా. సాధారణ జనాభాతో పోలిస్తే మెనొన్నైట్ జనాభాలో ఎంఎస్‌యుడి ఎక్కువగా కనిపిస్తుంది. పాత ఆర్డర్ మెనొన్నైట్ జనాభాలో 380 మందిలో ఒకరికి కనిపించింది అష్కనాజీ యూదు జనాభాలో 26,000 మందిలో ఒకరికి ఎంఎస్‌యుడి వస్తుందని భావిస్తున్నారు. అమెరికాలో దాదాపు 2000 మంది ఎంఎస్‌యుడితో బాధపడుతున్నారు. ఎంఎస్‌యుడి ఉన్న చాలా మంది నవజాత శిశువుల్లో మొదట్లో స్క్రీనింగ్, రక్తం, మూత్రం, పరీక్షలు, ఇఎస్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తిస్తారు.

## జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

### ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

హైదరాబాద్ : మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మా బంగారం తుప్పు పడుతోంది

### మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్

### తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ : ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

తిరుమల : ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. శుక్రవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అమరావతిలో శ్రీనివాస కల్యాణం పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం

అమరావతి : జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

### మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం

### పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి...

వరంగల్ : వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నటి రన్యారావుకు చుక్కెదురు

### బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన కోర్టు

బెంగళూరు : కన్నడ నటి రన్యారావుకు చుక్కెదురయ్యింది. దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకువస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన కన్నడ నటి రన్యారావు కు చుక్కెదురైంది. ఆమె బెయిల్ అభ్యర్థనను ఆర్థిక నేరాల విచారణ కోర్టు శుక్రవారంనాడు తోసిపుచ్చింది. ఈ కేసులో రెండో నిందితుడైన తరుణ్ కొండూరు బెయిల్ అభ్యర్థను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోర్టు విచారించ నుంది. మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రన్యారావును డీఐర్ఐ అధికారులు అదుపులోనికి తీసుకున్నారు. ఆమె నుంచి రూ.12.56 కోట్ల అక్రమ బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెయిలు కోరుతూ ఆమె దాఖలు చేసుకున్న పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరుగగా, ఆమెకు బెయిల్ ఇవ్వరాదని కోర్టును డీఆర్ఐ కోరింది. బెయిలుపై ఆమెను విడుదల చేస్తే ప్రస్తుతం జరుగుతున్న విచారణకు అవరోధం కలుగుతుందని, సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశాలున్నాయని వాదించింది. ఖనికి ముందు, డీఆర్ఐ విచారణలో తన పట్ల అధికారులు అనుచితంగా ప్రవర్తించారని, మానసికంగా వేధించారని, బెదిరించారని రెన్యారావు ఇటీవల కోర్టు విచారణలో ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను డీఆర్ఐ తోసిపుచ్చింది. రన్యారావును అదుపులోకి తీసుకున్నప్పుడు, విచారణ జరిపినప్పుడు రికార్డు చేశామని, చట్టబద్ధంగా, గౌరవప్రదంగా విచారణ జరిపామని తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారుల పాత్ర గుర్తించే దిశగా సిబీఐ దర్యాప్తు జరుపుతుండగా, మనీలాండరింగ్ కోణం నుంచి ఈడీ రంగంలోకి దిగి బెంగళూరు సహా పలు చోట్ల దాడులు చేపట్టింది. మరోవైపు, రెన్యారావు వ్యవహారంలో ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రారావు పాత్ర ఏమేరకు ఉందనే దానిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక సీనియర్ అధికారిని నియమించింది.

## పడగ నీడలో పాత్రికేయం

మన దేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం. దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికాస్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే. అంతేకాదు ప్రజాస్వామ్యం కూడా అడుగంటిపోయినట్టే అవుతుంది. ప్రజాస్వామ్యభవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి అన్న వాస్తవం మరిచిపోరాదు. కానీ ఇప్పుడు చాలావరకు పడగనీడలో పాత్రికేయం బిక్కుబిక్కుమంటూ మనుగడ సాగిస్తోంది. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు ప్రమాదం పొంచి ఉంటోంది. దీనికి తాజా ఉదాహరణ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేకరి రాఘవేంద్ర వాజ్‌పేయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్యచేయడం. వాజ్‌పేయ్‌ని కాల్చిచంపి మోటార్ సైకిల్‌ను తగులబెట్టారు. సీతాపూర్‌లో దైనిక్ జాగరణ్ విలేకరిగా పనిచేస్తున్న వాజ్‌పేయి రాస్తున్న వార్తా కథనాలే ఉరితాళ్లుగా మారాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జర్నలిస్టులపై ఇలాంటి కిరాతక చర్యలు సాగుతుండడం పరిపాటి అయింది. సంఘ విద్రోహులు ఎలాంటి అడ్డూఆపూ లేకుండా విచ్చలవిడిగా పేట్రేగిపోతున్నా ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కానీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కానీ ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని కళంకం. చైనా నుంచి నిధులు అందుతున్నాయంటూ 2023లో ఆన్‌లైన్ న్యూస్‌పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం తీవ్ర సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. ఆనాడు ఏకకాలంలో 100కి పైగా ప్రాంతాల్లో సాగిన ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు సహా మరి కొంతమంది సీనియర్ జర్నలిస్టులను విచారణ పేరుతో స్పెషల్ సెల్‌కు తీసుకొచ్చినట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రధాన మంత్రి మోడీని, ఆయనకు మద్దతు ఇచ్చే హిందూ జాతీయవాదుల నేతృత్వంలోని పాలకవర్గాన్ని, మతోన్మాదాన్ని తీవ్రంగా విమర్శించడమే న్యూస్‌క్లిక్ సంస్థపై దాడులకు కారణం. స్వతంత్ర జర్నలిస్టులను వేధించడానికి, బెదిరించడానికి ప్రయత్నాలు అదే పనిగా జరుగుతున్నాయి. దాడులకు వ్యతిరేకంగా మాట్లాడిన మానవ హక్కుల ఉద్యమ నేతలు అరుంధతీరాయ్‌కు కూడా బెదిరింపులు తప్పలేదు. ఉగ్రవాద నిరోధక చట్టం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) వంటివి కూడా పాలకులు ఈ సందర్భంగా ప్రయోగిస్తున్నారు. మణిపూర్‌లో సమాచార దిగ్బంధనం చేశారు. జర్నలిస్టుల గళాలు, కలాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. 2023లో మణిపూర్ సంఘర్షణలపై మీడియా కవరేజిపై నివేదికను ప్రచురించిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ బృందంపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం శోచనీయం. ప్రజా సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశంతో ప్రకటనలు చేస్తున్నారని తదితర తప్పుడు ఆరోపణలతో ఈ ఎఫ్ఐఆర్ దాఖలైంది. ఈ ఎఫ్ఐఆర్‌లో సీమా గుహ, భరత్ భూషణ్, సంజయ్‌కపూర్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు సీమా ముస్తఫా పేర్లను పోలీసులు చేర్చారు. గుజరాత్ మారణహోమంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోడీ పాత్రను ఎత్తి చూపిన డాక్యుమెంటరీని రూపొందించి విడుదల చేసిన కొద్ది రోజుల్లోనే దేశంలోని బిబిసి కార్యాలయాలపై ఆదాయపు పన్ను దాడులు జరిగాయి. ఇవి కూడా పత్రికాస్వేచ్ఛకు ముప్పులో భాగంగానే పరిగణించక తప్పదు. 2014 నుంచి పాలనా విధానాల్లోని లోపాలను ఎత్తిచూపే పత్రికల పైన, పాత్రికేయుల పైన దాడులు విపరీతంగా సాగుతున్నాయనడానికి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం మన పత్రికా స్వేచ్ఛ ర్యాంకు దారుణంగా పడిపోయిందని రిపోర్టర్స్ విత్ఔట్ బోర్డర్స్ అనే సంస్థ బయటపెట్టిన సంగతి తెలిసిందే.

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ : గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

### మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు

హనుమకొండ : హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

## అసెంబ్లీని అడ్డాగా చేసుకుని కాంగ్రెస్ అరాచకాలు: కెటిఆర్

పరిపాలన చేతకాక శాసనసభలో బీఆర్ఎస్ గొంతునొక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన తప్పకుండా మూడుచెరువుల నీళ్లు తాగిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలతో ఆగంచేసి, 420 హామీలతో మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు పాపం పండిందన్నారు. బీఆర్ఎస్ నేడు పూరించిన జంగ్ సైరన్ ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో ఈ మోసకారి ప్రభుత్వం మెడలు వంచేదాకా ఉద్యమపంథాను కొనసాగిద్దామన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అలాగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేందుకు ఇలాగే సంఘటితశక్తిగా ముందుకు సాగుదామని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీకి కాంగ్రెస్ కి మధ్య చీకటి ఒప్పందం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి రహస్య సమావేశం అయ్యారని మండిపడిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటని మండిపడ్డారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ ఆరోపించారు. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయట పెట్టాలన్నారు.

# సంపాదకీయం

## నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు !

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# రైలు హైజాక్ ఉగ్రవాదులు వెనక భారత్ హస్తం



### పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్

### ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి

న్యూఢిల్లీ : బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

# గోశాలను ప్రారంభించిన లోకేశ్

### మంగళగిరి అభివృద్ధికి హామీ

మంగళగిరి : మంగళగిరికి మంత్రి నారా లోకేష్ హామీల వర్షం కురిపించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. శు క్రవారం మంగళగిరి నియోజకవర్గం, యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో భగవాన్ మహావీర్ గోశాల సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన గోశాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఏపీలో ఎప్పుడూ జరగని విధంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదిలావుంటే మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి ప్రభుత్వం తరఫున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోఛ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలం బ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహిం చారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకు ముందు శ్రీ లక్ష్మి నరసింహస్వామ దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వా గతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

### చర్చలు విఫలం కావడంతో సమ్మె యధాతథం

న్యూఢిల్లీ : బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ ఆపోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ంఎఃక్షఅ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ :
తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.

# సింహాచలంలో వైభవంగా డోలోత్సవం

సింహాచలం : విశాఖపట్నం జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పన్న స్వామి పెళ్లి చూపులు ఉత్సవం, డోలోత్సవం సంప్రదాయ బద్దంగా జరిగాయి. అర్చకులు స్వామి, అమ్మవార్లను సింహగిరి పైనుంచి మెట్ల మార్గంలో కొండ దిగువకు తీసుకొచ్చారు. పుష్కరిణి ఉద్యాన మండపంలో దేవతామూర్తులను ఉయ్యాలలో అధిష్ఠించి చూర్ణోత్సవం, వసంతోత్సవం, ఉయ్యాల సేవలు నిర్వహించారు. అప్పన్న స్వామి సోదరి, పైడితల్లి అమ్మవారి కుమార్తెతో స్వామికి పెళ్లి కుదిరిన సందర్భంగా అర్చకులు, గ్రామస్థులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. డోలోత్సవం అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామ తిరువీధి మహోత్సవం కనుల పండువగా సాగింది. ఏప్రిల్ 8న సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవం, రథోత్సవం వైభవంగా జరగనున్నాయి.



ఆధ్యాత్మికం

## బిజెపి ఆధ్వర్యంలో "జాజిరి" ఆట



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో గురువారం రాత్రి పలువురు పట్టణ విద్యార్థులు కాలనిలో జాజిరి ఆట ఆడారు. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో విద్యార్థులు స్థానిక శీర్కే క్వార్టర్స్ ఏరియా నుండి తెలంగాణ కూడలి వరకు జాజీరి జాజిరి జాజిరి జాజా అంటూ జాజిరి ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కమిటీ నాయకులు మూకిరి రాజు, శ్రీనివాస్, ఆకుల శశి కుమార్, మారెపల్లి శ్రీనివాస్, పొట్ల వెంకటి, ఆకుల కుమార్, ఎస్.కె. పాషా, ప్రసాద్, రమేష్, నర్సయ్య, రాజి రెడ్డి, బాలయ్య, కుమార్, లింగం నాయక్ పాల్గొన్నారు.

## బొగ్గు గనులపై ఘనంగా "హెూలీ" సంబరాలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసీపీ.1 ప్రాజెక్టుపై ఐఎన్ టియూసి ఆధ్వర్యంలో శుక్రవారం హెూలీ సంబరాలు జరిగాయి. ఉదయం ప్రాజెక్టు కు వచ్చిన యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి నాయకులు మొదటి షిఫ్ట్ ఉద్యోగులు రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందోత్సవాల మధ్య కేరింతలు కొడుతూ, హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కూకట్ పల్లి మార్చ్ 14 (ది క్రైమ్ న్యూస్):** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ వద్ద జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కో.ఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కోరే





**భూపాలపల్లి, మార్చి - 14:(ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కిరణ్ ఖరే, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి సహజ సిద్ధమైన రంగులతో హెూలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. హెూలీ అనేది రంగుల పండుగ విభేదాలను తొలగించి స్నేహం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వదినమని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సఖ్యతగా, సోదరభావంతో కలిసిమెలసి ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ వేడుకలో కలెక్టర్ సతీమణి, క్యాంపు సిబ్బంది పాల్గొని హెూలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్ మరియు ఎస్పీ కలిసి రంగులు చల్లుకుని, సంతోషాన్ని పంచుకున్నారు..

# ప్రజాపాలన కాదు - నియంతృత్వ పాలన

- ప్రజా పాలన మరిచి నియంతృత్వపాలన చేస్తున్న కాంగ్రెస్
- భయంతోనే బిఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం
- బిఆర్ ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన మరిచి నియంతృత్వ పాలన చేస్తున్నదని,ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడంఏంటి అని బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ ప్రశ్నించారు. పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో , బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, ఎలిగేడు బి ఆర్ ఎస్ నాయకులు తానిపర్తి మోహన్ రావు లు మాట్లాడుతూ 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించిన విషయాలపై అసెంబ్లీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తు న్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లతో, అసెంబ్లీలో అకారణంగా జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి, ప్రజలను వంచించి పార్టీ గద్దెనెక్కిందో, అధికారం వచ్చాక ఆ ప్రజలకు ఎటువంటి న్యాయం చేయకుండా ఉన్న కాంగ్రెస్ పార్టీ, వారు ఇచ్చిన 420 హామీలపై నిలదీస్తున్న క్రమంలో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. 6 గ్యారంటీల పేరిట, 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసంపై ప్రజలు బయట ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు, అసెంబ్లీలో అడిగితే సస్పెండ్లు ఇది ప్రస్తుత కాంగ్రెస్ పరిస్థితి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్ధాల హామీలను ప్రతి బిడ్డకు తెలియజేసే విధంగా బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మహిళా తల్లులకు ఇస్తా అన్న 2500 ఎక్కడ అని, పెన్షన్లు 2000 బదులు4000 చేస్తున్న హామీ ఎక్కడుంది ఎక్కడుంది అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసింది కేసీఆర్ గారు అనేది ఎంత సత్యమో ఈరోజు అభివృద్ధి చిన్నాభిన్నమవుతుంది అనేది కూడా అంతే నిజం. రేపు రాబోయే రోజుల్లో తిరిగి కేసీఆర్ వచ్చి అభివృద్ధిని తిరిగి ముందుకు తీసుకువెళ్తాడని తెలియజే స్తున్నామన్నారు. రైతులు పంటలకు సరైన నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయంపై కాంగ్రెస్ నాయకులు నోరు మెదపడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణు గోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అఫ్జల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లు లతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శలో అలరించిన ఫేర్వెల్ డే వేడుకలు..

- పాదపూజతో భావోద్వేగానికి గురైన తల్లిదండ్రులు

**భూపాలపల్లి/కాటారం/ మార్చి - 14:(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని కాటారం ఆదర్శ ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఫేర్వెల్ డే మరియు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మీ ప్రేమ కోరే చిన్నారులం ...మీ ఒడిన ఆడే చందమామలం... గోరుముద్దలెరుగని బాలకృష్ణులం... బాధ పైకి చెప్పుకోని బాల ఏసులాం.. ఆలోచించండి ఓ అమ్మా..నాన్న ఏం చెప్పగలం మీకు ఇంతకన్నా.. అంటూ తల్లిదండ్రుల విలువ, బాధ్యతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆడి పాడారు. గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ చదువు నేర్పించిన గురువుల రుణం తీర్చుకోలేమంటూ.. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. అంటు తల్లిదండ్రుల గొప్పతనంను వివరించిన తీరు ఆహుతులను కన్నీరు పెట్టించింది. మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థలో గురువారం రాత్రి నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు అలరించాయి. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.. తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎంతో మందిని దేశ , విదేశాల్లో ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నమన్నారు. గత 35 సంవత్సరాలుగా సేవా దృక్పథంతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, వేద పండితులు నాగరాజు శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆరోగ్యంగా ఉంటేనే అదృష్టవంతులు

### - వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 14:-** ఈ రోజుల్లో ఆస్తి ఉంటే అదృష్టవంతులు కాదని ఆరోగ్యంగా ఉంటేనే అదృష్టవంతులని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే లేచి నడవడం ఆరోగ్యానికి ఎంతో మేలుకరమని వాకింగ్ చేయడం వ్యాయామం చేయడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా వాకర్స్ చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా రంగులు పూసుకుని ఒకరినొకరు పలకరించుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు.



అనంతరం వాకార్స్ కు తేనేటి విందు, సహాపంక్తి అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శి మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ ఆర్ రాజేందర్ గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్ తో పాటు మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతారాజు సమ్మయ్య, ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ధర్మపురిలో అత్యంత వైభవంగా నారసింహుని డోలోత్సవం







**ధర్మపురి, మార్చి 14, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీ యోగ నారసింహుని తెప్పోత్సవం, డోలోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ సనాతన సాంప్రదాయం ప్రకారం శ్రీ యోగ నారసింహ స్వామి వారిని ప్రధానాలయం నుండి స్వామివారి ఉత్సవ మూర్తులను వేదపండితులు మంత్రోచ్చారణలు కావించగా, మంగళ వాయిద్యాల నడుమ భక్తుల జయజయ ద్వానాలతో భక్త జనం తోడురాగ స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయంలో నిత్య కృత్యమైన సేవ మోసే బోయిలు (గంగపుత్రులు) ఊరేగింపుగా బ్రహ్మపుష్కరిని అయిన కోనేరులోకి ఉత్తర ద్వారం గుండా స్వామి వార్లను లోనికి తెచ్చి కోనేరులోని హంస వాహనంపై ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. భక్త జనం సందోహం నడుమ శ్రీ ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి గోవిందా గోవింద అంటూ భక్తులు కరచాలన ధ్వనులతో మారుమ్రోగగా స్వామి ఐదు ప్రదక్షిణలు పూర్తిచేసుకున్నారు. అనంతరం బ్రహ్మపుష్కరనిలోని భక్తుల దర్శనార్థం డోలోత్సవం నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాలనుండి భక్తులు బారులు తీరగా తమ ఇష్ట దైవం అయిన యోగ నారసింహునికి భక్తులు బుక్కాగులాల్ చల్లుతూ తమ భక్తి ప్రపత్తిని చాటుకున్నారు. డోలోత్సవంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొనగా ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా జక్కు రవీందర్, కమిటీ సభ్యులు గా ఎదులపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచన్న, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల్ల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్థంబంకాడి గణేష్ కుమార్, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్ లు కమిటీ సభ్యులుగా హాజరు కాగా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న, అప్పం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి అద్వర్యం లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఇఓ సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

# శ్రీ గాయత్రి దేవాలయ మహా సంప్రోక్షణ





**శామీర్ పేట, మార్చ్ 14 (ది క్రైమ్ న్యూస్)** : శ్రీ గాయత్రీ దేవాలయ మహాసంప్రోక్షణ వేద పండితుల మంత్రోచ్చరణల తో ఘనంగా ప్రారంభమయ్యాయి. శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో మహాగణపతి, శివ పంచాయతన, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర స్వామి, నవగ్రహ పరివృత గాయత్రీ దేవాలయ మహాసంప్రోక్షణ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిశుపరివ్రజక డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో (కామదహన పూర్ణిమ హోలీ 14 మార్చ్ శుక్రవారం నుండి 16 మార్చ్ 2025 ఆదివారం వరకు) శ్రీ రాఘవేంద్ర సేవాసమితి, సనాతన గురు సంప్రదాయ ప్రతిష్ఠానము వారి సంయుక్త నిర్వహణలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రీ గాయత్రీ మహా క్షేత్రము గణపతి, శివ, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర, నవగ్రహదేవతలో కొలువుదీరిన ఈ దేవాలయము ప్రతిష్ఠ జరిగి రెండు దశాబ్దాలు పూర్తయిన శుభతరుణంలో మహా సంప్రోక్షణ, బ్రహ్మకళశాభిషేకములు, దేవాలయ కుంభాభిషేకములు నిర్వహించాలని కార్యవర్గము నిర్ణయించిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలను శతాధిక ప్రతిష్ఠాచార్య, చతుర్వేది డాక్టర్ వంశీకృష్ణ ఘనపాఠి పర్యవేక్షణలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం ఉదయం దేవతా మూర్తులకు అభిషేకం, ప్రతిష్ఠా యాగ ప్రారంభః, శాంతిపాఠము, గణపతి పూజ, యాగసంకల్పః, ఋత్విగ్వరణమ్, దీక్షాప్రవేశః, స్వస్తిపుణ్యాహవాచనమ్, రక్షాబన్ధనమ్, అంకురారోపణమ్, అఖండ దీపారాధనమ్. మాతృకాపూజనమ్, అగ్నిప్రతిష్ఠాపనమ్, షట్పాత్ర ప్రయోగః, దీక్షాహోమః, యాగశాలాసంస్కారః, ద్వారతోరణపూజా, మహాధ్వజస్థాపనమ్, వాస్తుమణల దేవతావాహనమ్, మధ్యాహ్నం 3 గంటలకు వాస్తుహోమః, యోగినీవేదికా స్థాపనమ్, చతుష్షష్టి యోగినీబలిః, గ్రహవేదికాస్థాపనమ్, క్షేత్రపాలక వేదికాస్థాపనమ్, సర్వతోభద్రమణల దేవతావాహనమ్, బ్రహ్మకలశస్థాపనమ్, లలితా సహస్రనామార్చన, సువాసినీపూజ, పూర్ణాహుతిః, నీరాజన మన పుష్ప తీర్థ ప్రసాద వినియోగః శనివారం ఉదయం గణపతివన్దనమ్, పీఠపూజ, షట్పాత్రప్రయోగః, దీక్షాహోమః, పంచవింశతికలశ సపనమ్, మూలమంత్రహోమః, దీక్షాహోమః, మండల దేవతా హోమః, నవగ్రహ హోమం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ కలశ దేవతా హోమః, ప్రధాన దేవతా మూలమంత్ర హోమః, కళాహోమః, రుద్రహోమః నీరాజనమన్త్రపుష్ప తీర్థప్రసాదవినియోగః, ఆదివారం ఉదయం గణపతివన్దనమ్, షట్పాత్రప్రయోగః, దీక్షాహోమః, శాన్తిపౌష్టికహోమః, గాయత్రీ మంత్ర హోమః, మహాపూర్ణాహుతిః, కలశోద్వాసనమ్, 11 గంటలకు బ్రహ్మకలశాభిషేకము, శిఖరములకు కుంభాభిషేకము, అవభృథః, దక్షిణాదానమ్12 గంటలకు ధర్మదర్శనమ్, ఆశీర్వచనమ్, ప్రసాద వినియోగః తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని సేవించాలని ఆయన కోరారు.

## పోలీస్ కమిషనర్ రేట్లో హెూలీ సంబరాలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి14:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హెూలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్శింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 14:** కమాన్ పూర్, రామగిరి మండలాల్లో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతోపాటు గుండారం, పేరా పల్లి, రొంపి కుంట, జూలపల్లి, పెంచగలపేట్, సిద్ది పల్లె, రాజాపూర్, గొల్లపల్లి, సుందిళ్ల, ముత్యాల, జల్లారం, పెద్దంపేట, బేగంపేట, నాగేపల్లి ,కల్వచర్ల, రత్నాపూర్ ,సెంటినరీ కాలనీ పన్నూరు, తదితర గ్రామాల్లో హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఆయాగ్రామాల్లో చిన్నారులు, పెద్దలు రంగుల్లో మునిగితేలారు. అలాగే చాలా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు యువకులు హెూలి వేడుకల్లో పాల్గొని రంగులనుపోసుకోవడం జరిగింది. హెూలీవేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో గస్తీ తిరగడం జరిగింది. ఈ వేడుకల్లో గంట వెంకట రమణారెడ్డి, వర్ల శ్రీనివాస్, కిషన్ రెడ్డి, ఆరేలి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్, తోట చంద్రయ్య ,తీగల సమ్మయ్య, బంకు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.







## ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్

**లక్షెట్టిపేట, మార్చి 14, (ది క్రైమ్ న్యూస్):** మంచిర్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గాని లేదా సమీప మీ సేవ కేంద్రాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31 చివరి తేదీ కాగా ఏప్రిల్ 20 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు బోనఫైడ్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, సంతకం, ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. చివరి రోజు వరకు నిరీక్షించకుండా తల్లిదండ్రులు తక్షణమే స్పందించి సకాలంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రవేశ పరీక్షకి సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 15 వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని మరింత సమాచారం కొరకు వెబ్సైట్ లో కానీ లేదా 040-23328266 ని సంప్రదించాలన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో ఉచిత త్రాగునీరు ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్




**ధర్మపురి, మార్చి14, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి బ్రహ్మోత్సవాల్లో లయన్స్ క్లబ్ ధర్మపురి అద్వర్యంలో ఉచిత త్రాగునీరు సదుపాయంను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణములో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నుండి బ్రహ్మపుష్కరింని కోనేరు వద్ద ధర్మపురి లయన్స్ క్లబ్ ఉచిత త్రాగునీరు సదుపాయం కల్పించడం జరిగినదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేషా సేవ చేస్తున్న కాషాజ్జుల బాలకృష్ణని లయన్స్ క్లబ్ సభ్యులు ధర్మపురి ప్రజల పక్షాన ప్రత్యేకంగా అభినందిచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య, జేడీసీ డా.రామకృష్ణ, చుక్క భీమారాజు, గట్ల శ్రీనివాస్, కసార్ల వెంకట రమణ, వొజ్జాల మోహన్ సార్, అప్పాల రాజలింగం, ఇందారపు రాంకిషన్, మామిడాలా రవీందర్ పాల్గొన్నారు.

## కొడవటంచ దేవస్థానంలో ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి



**భూపాలపల్లి, మార్చి - 14:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ దేవస్థానంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, స్పెషల్ పి పి నిమ్మల విష్ణువర్ధన్ రావు, సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనంద రావు, తోట పరమేశ్వర్, శ్రవణ్ రావు, రేగుల రాకేష్, భూక్య రమేష్ నాయక్, రవికుమార్, వెంకటస్వామి లు సందర్శించి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎల్ వి లు మంగళపెల్లి శ్రీనివాస్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి హెూలీ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు



**భూపాలపల్లి, మార్చి - 14:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు శ్రీ పి . నారాయణ బాబుని కలిసిన అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ నాయకులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు ప్రజలందరు సుఖసంతోషాలతో సోదర భావంతో జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ కే.జయరాంరెడ్డిని, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్ . రామచంద్ర రావును కలిసి వారు పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కూనూరి సురేష్ కుమార్, కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు ఆనందరావు, అశోక్ రెడ్డి, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఎటిఎంలోకి దూసుకు వచ్చిన కారు

**- ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో తప్పిన ప్రమాదం**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 14:** రామగిరి మండలం సెంటనరి కాలనీ స్టేట్ బ్యాంకు ఏటీఎంలోకి శుక్రవారం కారు దూసుకెళ్లింది. సెంటనరీ కాలనీ ఎన్.సి క్వాటర్ చెందిన సింగరేణి అధికారి రవీందర్ కారు స్టేట్ బ్యాంకు ఎటిఎం లోకి దూసుకుపోవడంతో ఏటీఎం యొక్క గద్దెకు ఢీకొని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో పెద్ద ప్రమాదం నుండి రవీందర్ బయటపడ్డాడు. 108 సమాచారం అందించడంతో సిబ్బంది రవీందర్ ను సింగరేణి డిస్పెన్సర్కు చికిత్స నిమిత్తం తరలించారు. హెూలీ పండుగ సందర్భంగా బ్యాంకు సెలవు దినం కాగా అక్కడ జనం ఎవరు లేకపోవడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు.

## కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 14:** మంథని లోని మాల మహానాడు కమ్యూనిటీ హాల్ ను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం సందర్శించారు.మంథని మాల మహానాడు నాయకుడు నూకల బానయ్య అనారోగ్యానికి గురికాగా ఆయనను శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మంథని మాల మహానాడు నాయకుల కోరిక మేరకు మాల మహానాడు కమ్యూనిటీ హాల్‌లో నాయకులను కలుసుకొని కొద్దిసేపు సంఘం కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గంలోని మాల మహానాడు నాయకులు నూకల శంకర్, కొవ్వూరి రాజలింగు, జంజర్ల రాజు, అప్పాల పోచమల్లయ్య, బోగే లింగయ్య, బడికెల నర్సయ్య, దాసరి గట్టయ్య, ముంత పోచయ్య, గడిపెల్లి అజయ్,దార మధు, జంజర్ల శంకర్,పొనగంటి రమేష్, దాసరి రాజేశం, నూకల సురేందర్, నూకల కమల్, ఆర్ల దేవేందర్, జంజర్ల సుదర్శన్, ఆర్ల క్రాంతి, కొవ్వరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బాయిల మీద హెూలీ వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 14:** పెద్దపల్లి జిల్లా లోని పలుబోగుబాయిల మీద హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎనిమిదవ కాలనీ ,సెంటినరీ కాలనీ, తోపాటు ఓపెన్ కాస్ట్ వన్ ఓపెన్ కాస్ట్-టు, అడ్డాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వద్ద అధికారులతో పాటు వివిధ యూనియన్ల నాయకులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. కార్మికులు అధికారులు కలిసి ఈ రంగుల హెూలీ పండుగలో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.రామగుండం సింగరేణి సంస్థ ఆర్జి- త్రీ, ఓసిపి-వన్ సైట్ ఆఫీసులో హెూలీ వేడుకలు జరుపుకున్న ఐఎన్టీయూసీ నాయకులు ఆర్జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్, ఫిట్ సెక్రెటరీ గునిగంటి వెంకటస్వామి, ఎక్స్యూటివ్ నెంబర్ వినయ్, సేఫ్టీ కమిటీ నెంబర్ ప్రవీణ్ రెడ్డి ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ముక్కెర సతీష్ కుమార్**



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సత్తీష్ కుమార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని మండలంలోని అర్హులైన యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఒక ప్రకటనను జారీ చేశారు. 6వేల కోట్ల భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న పథకానికి మార్చి 15 నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 6 నుంచి మే 31వరకు దరఖాస్తుల పరిశీలనతో లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 2న మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని తెలిపారు. లబ్ధిదారుడికి అత్యధికంగా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందుతుండగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుండంతో అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు. సొంత వ్యాపారం ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశమని పేర్కొంటూ అర్హులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇంత చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆనందోత్సాహాల మధ్య హెూలీ వేడుకలు

- **రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్న జమ్మికుంట ప్రజలు ...**
- **ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీస్ శాఖ**







**జమ్మికుంట, మార్చి 14 (ది క్రైమ్ న్యూస్):** ఆనందోత్సాహాల మధ్య ప్రజలు అంగరంగ వైభవంగా హెూలీ పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రతి వీధి వీధి రంగుల మాయంతో ఆనందోత్సాహాల మధ్య విరాజిల్లుతూ కనిపించింది .హెూలీ పండుగ సందర్భంగా పోలీస్ శాఖ వారు 24 గంటల ముందే మద్యం దుకాణాలకు హెచ్చరికలు జారీ చేసి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. హెూలీ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పండుగలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఆనంద ఉత్సవాల మధ్య హెూలీ పండుగ జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగణం చేసుకున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సౌదమల్ల యోహన్, ఎబూసి సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ లోహెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమత తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల మధ్య హెూలీ పండుగ నిర్వహించుకోవడం ఆనందదాయకమని, హెూలీ పండుగ రోజు ప్రజలు రసాయనిక రంగులను వాడకుండా ప్రకృతి రంగులను వాడి ఆనందంగా హెూలీ పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని, ప్రతి ఒక్కరు సుఖశాంతులతో తమ జీవితాలను రంగుల మాయంగా ఉంచుకొని ముందుకు వెళ్లాలని ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో వెలసిన హరీస్ షాపులు

- **రంజాన్లో నోరూరిస్తున్న హలీం రుచులు**
- **ప్రతిరోజు లక్షల రూపాయల్లో వ్యాపారం**






రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 14:- హలీం రంజాన్ మాసం లో లభించే అరుదైన వంట కం. ముస్లింలు సాంప్రదాయంగా భావించడంతో పాటు అన్ని మతాలవారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం పొం వంది. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి కరీంన గర్ నగరంతో పాటు, పెద్దపల్లి,జిల్లా కేంద్రంతోపాటు రామగుండం, ఎన్టిపిసి ,గోదావరిఖని, మంథని, కేంద్రాల్లోనూ నోరూరించే హలీం హరీష్ రుమాల్ రోటి రెడ్ చికెన్ చిల్లి చికెన్ లెగ్ ఫ్రై వంటి నోరూరించే వాటిని తయారు చేయడం జరుగుతుంది. హలీమ్ తయారీ ఇలా... గోధుమ రవ్వ, వెయ్యి మటన్ (బోర్లెస్), పుట్నాల పప్పు (తినే శనగ పప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు, కొత్త మీర, పుదీనాతో తయారు చేస్తారు. లేత పొట్టెలు దూలసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు. గోధుమ రవ్వ, పుట్నాల పొడి, గరం మసాల వేసి బాగా కలిపి మరో 9 గంటల పాటు ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకూ పొడవైన కర్రలతో రుబ్బుతారు.ఇరాన్ కు చెందిన హుస్సేన్ జాబిత్ 1947లో హైదరాబాద్లోని మదీనా సర్కి ల్లో హలీం విక్రయాలు ప్రారంభిం చాడు. తర్వాత కాలంలో 1956లో రంజాన్ మాసం. ప్రారంభమైన తొలిరోజు హలీం పేరుతో కొత్తవంటకాన్ని తయారు చేసి 25 పైసలకు ఒక పాత్రలో ఇవ్వడంతో దీని ప్రస్థానం ప్రారంభమై అయ్యింది. కోల్ బెల్ట్ ప్రాంతంలో చాలావరకు హలీం హరీష్ తయారు చేసే హెూటల్లు వెలిశాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వారు హైదరాబాద్ నుండి హలీం హరీష్ తయారు చేసిన నిపుణులను తీసుకువచ్చి ఇక్కడ ప్రత్యేకమైన వంటకాలను చేస్తుంటారు. ముఖ్యంగా హలీం హరీష్ తో పాటు రుమాల్ రోటి మరియు లెగ్ పీసులు చికెన్ 65 రెడ్ చికెన్ వంటి రుచికరమైన వంటలు చేయడం జరుగుతుంది. పారిశ్రామిక ప్రాంతంలో నెలరోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు ఆయారుచులను ఆస్వాదిస్తారు. ప్రస్తుతం రామగుండం ఎన్టిపిసి గోదావరిఖని లక్ష్మీ నగర్ మంథని పెద్దపల్లి వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఈ వంటకాల హెూటల్లు వెలిశాయి. నెల రోజులపాటు వ్యాపారం అనంతరం వీటిని చిన్న హెూటల్ గా మారుస్తారు. ఎన్టిపిసి లోని మెజిస్టిక్ గుమగుమలాడే బిర్యానీ తో పాటు కద్దుకి ఖీర్ డబల్ కా మీఠా రౌడీ స్టిక్ చికెన్ వంటి వంటకాలకు బాగా క్రేజీ ఉంది. అలాగే మధ్యాహ్నం నుండే భోజన ప్రియులు హలీమ్ ప్రియులు బిర్యానీ వంటి వాటికి కస్టమర్లు రావడం జరుగుతుందని నిర్వాహకులు తెలుపుతున్నారు

## విగ్రహాలను ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల ప్రసాద్ గౌడ్**




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో నెలకొల్పిన బి.ఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించాలంటూ మండల రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 5రోజులుగా చేపట్టిన రిలే నిరాహారదీక్షకు జనసేన పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ పడాల ప్రసాద్ గౌడ్ శుక్రవారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.....మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించి ఆవిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు వినయ్, అభి, మనోహర్, రాజు, కిరణ్,కుమార్, విష్ణు, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన హెూళీ వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం హెూలీ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతీ గ్రామంలో ఏ వీధిలో చూసినా చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగులు పూసుకుంటూ సంతోషం వ్యక్తంచేశారు. పలు చోట్ల హెూళీ సందర్భంగా కామదహనాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు వేడుకల్లో పాల్గొన్నారు.

## అనభేరి ప్రభాకర్ రావుకు నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపెల్లిలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ అనభేరి ప్రభాకర్ రావు 77వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిని తిరుపతితో పాటు నాయకులు గ్రామంలోని అనభేరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాల మేళవింపు హెూళీ పండుగ



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగను సాంప్రదాయ రీతిలో ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలను చిన్నారులకు తెలిపేందుకు పెద్దలు ప్రయత్నించగా ముక్కుపచ్చలారని చిన్నారులు కూడా ఉత్సాహంగా రంగుల కేళి హెూలీని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో సాంకేతిక జ్ఞానంతో ముందుకు వెళుతూ భౌతిక, ప్రకృతి, సహజ సిద్ధమైన ఆటలను మరిచిపోయి కూర్చున్న చోట నుండి కదలకుండానే సాంకేతిక ఆటలను ఆడుతూ మానసికంగా ఉపశమనం పొందుతున్న సమాజంలో వారసత్వ ప్రకృతి, సహజసిద్ధమైన, భౌతిక శ్రమతో కూడిన ఆటలను పిల్లలకు నేర్పిస్తున్న కుటుంబ పెద్దలకు మండలంలోని ప్రజలు జేజేలు పలుకుతున్నారు.

# పార్టీ శ్రేణులతో హెూలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## • కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెూలీ వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కవ్వంపల్లితో కలిసి డీజే పాటలతో సామూహికంగా నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... కరీంనగర్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా మానకొండూర్ నియోజకవర్గ ప్రజలంతా మంచి రంగులు వాడుతూ హెూలీ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, మద్రి ఓదెలు యాదవ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,పులి కృష్ణ, అలువాల కోటి, గోపు మల్లారెడ్డి, ఉట్కూరి వెంకట రమణారెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, నాంపెల్లి తిరుపతి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, రెడ్డి గాని రాజు, పోలు రాము,రమేష్, కొండల్ రావు, నోముల అనిల్, బొడ్డు సునిల్, పి.సంపత్,ఎ. శ్రీనివాస్ గౌడ్ తదితరులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు.





# మండుతున్న ఎండలు- ఎండుతున్న పంటలు

**• పెద్దపల్లి నియోజకవర్గంలో ఎండుతున్న పంటలపై ది క్రైమ్ న్యూస్ స్పెషల్**

**ఎండుతున్న పంటలపై ప్రత్యేక కథనం**

- చి(వ)రికి సాగునీరు అంద(దు )నట్లేనా?
- కాలువల్లో రాని నీళ్లు
- రైతుల కళ్లల్లో ప్రత్యక్షం
- చివరి దశలో పలు పంటలు
- 86 చివరి ఆయకట్టు రైతుల పడిగాపులు
- లష్కర్ కోసం ఎదురుచూపులు



కేవలం కాలువ నీళ్ల మీదనే ఆధారపడి వేసిన మొక్కజొన్న పైరు ఇప్పుడు చివరి దశలో ఎండిపోతున్న దృశ్యం

**స్టేట్ బ్యూరో పెద్దపల్లి ,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గంలో ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాల చివరి గ్రామాల రైతులు కాలువ నీళ్ల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో మొక్కజొన్న వరి పంటలు కీలక దశలో ఉన్నాయి. ముదురుతున్న ఎండలకు తోడు అడుగంటిన భూగర్భ జలాలు రైతులను నిద్రకు దూరం చేస్తున్నాయి.డి -86 కాలువ ద్వారా నీటి చుక్క కూడా చివరి గ్రామాల వరకు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆయకట్టు చివరి రైతుల సంగతి దేవుడెరుగు.... సుల్తానాబాద్ గుట్టలు దాటి రానని నీళ్లు మొండికేస్తున్నాయి. దీంతో కాలువ మీద ఆధారపడి వేసిన పంటలు ఇప్పుడు డూ ఆర్ డై స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. చేలల్లో నీళ్లు లేవు - శెల్కల్లో నీళ్లు లేవు, వాగుల్లో నీళ్లు లేవు... వంపుల్లో నీళ్లు లేవు, నిన్నే నమ్మిన రైతు కళ్ళల్లో నీళ్లు లేవు... అంటూ వానమ్మ రాక కోసం విప్లవకవి జయరాజ్ అన్న పాట ను ఇప్పుడు రైతన్నలు కాలువ నీళ్ల మీద పాడుకోవాల్సి వస్తున్నది. ఎదిగేటి మిరప చేను - ఎండల్లో ఎండి పాయే, సక్కాని మొక్కజొన్న - ఎక్కెక్కి ఏడ్వాబట్టే, పాలు పోసుకున్న కంకి - పాలన్నీ ఉడిగిపాయె - నీళ్లు పోసుకున్న కంకి- నీళ్లాడ లేకపాయే అంటున్న జయరాజ్ అన్న పాట చరణాలు ఇప్పుడు ఈ ప్రాంత రైతుల బాధలను కళ్ళకు కట్టినట్టు మరోసారి విడమరిచి చెప్తున్నది. తమది రైతుల పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమమే తమ లక్ష్యం ధ్యేయం అంటూ ప్రగాల్భాలు పలికే నాయకులు ఇప్పుడు కాలువ నీళ్ల మీద, రైతులు పడుతున్న కష్టాల మీద కనీసం స్పందించడం లేదు. కాలువ మీది లస్కర్ లాగా మీ పంటలను ఎండకుండా చూసే బాధ్యత మాది, కాలువకు అడ్డం పడుకోనైనా సరే మీకు నీళ్లు తెస్తాము అని చెప్పిన నాయకుల అడ్రస్ ఇప్పుడు కాలువ మీద ఎక్కడ వెతికినా దొరకడం లేదు. ఎండలు విపరీతంగా ముదురడంతో సాగునీటికి డిమాండ్ ఏర్పడి కాలువకు పైనున్న రైతులే డి 86 నీళ్లను పూర్తిగా వాడుకోవడం జరుగుతున్నది. సుల్తానాబాద్ పరిసర ప్రాంత గ్రామాల చివరి రైతులకు కూడా సరిగ్గా నీరు అందడం లేదు. అలాంటప్పుడు అక్కడినుండి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ



నీళ్లు లేక ఎండిపోయిన డి 86 కాలువ

మండలాల పరిస్థితి ఏమిటో మనం అర్థం చేసుకోవచ్చు. పంటలు కీలక దశలో ఉండడం, ఈసారి కనుక తడిని అందించనట్లయితే ఎన్ని రోజులుగా రైతులు చేసిన శ్రమ పూర్తిగా బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ మండలాల చివరి గ్రామ రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఈ మండలాల చివరి గ్రామాల వరకు చేరడానికి కావలసినన్ని నీళ్లు రాకపోవడంతో అధికారులు కూడా చేతులెత్తేస్తున్నారు. సత్వరమే నాయకులు అధికారులు స్పందించి ఈ ప్రాంత రైతులకు నీళ్లను అందించి పంటలను కాపాడవలసిందిగా వేడుకుంటున్నారు.

# మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే..

## వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు

మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు



గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సూపర్ కంఫర్ట్‌తో మార్కెట్‌లోకి ఈవీ ఆటో రిలీజ్.. 160 కిలో మీటర్ల మైలేజ్‌తో ఆకట్టుకుంటున్న ఫీచర్లు



ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాల వాడకం గణనీయంగా ఉందనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఈవీ వాహనాలు ఎక్కువగా వ్యక్తిగతంగా వాడుకునేలా రూపొందిస్తున్నారు కానీ రవాణా రంగానికి ఊతమిచ్చేలా ఈవీ వాహనాలు మార్కెట్‌లో రిలీజ్ కావడం లేదు. అయితే ప్రజారవాణాకు ఉపయోగపడే ఆటోల్లో కొన్ని రకాల ఈవీలు అందుబాటులో ఉన్నా మైలేజ్ విషయంలో పెద్దగా ఆకర్షించడం లేదు. ఎందుకంటే చాలా మంది ఆటో డ్రైవర్లు ఇంటి వద్ద చార్జ్ చేసుకుని రోజంతా తిరిగేంత మైలేజ్ వచ్చే ఆటోలు ఉంటే ఈవీ వైపు మళ్లే అవకాశం ఉంది. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ గ్రీవ్స్ ఎల్ట్రా కార్గోతో ద్వారా సరికొత్త ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ పేరుతో రిలీజ్ చేసిన ఈ ఈవీ ఆటోలు కచ్చితంగా ఆటోడ్రైవర్లకు నచ్చుతాయని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రీవ్స్ కంపెనీ రిలీజ్ చేసిన ఈవీ ఆటోల గురించి వివరాలను తెలుసుకుందాం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా గ్రీవ్స్ ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ 9.6 కేడబ్ల్యూ మోటార్, శక్తివంతమైన10.8కేడబ్ల్యూహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో వస్తుంది. అలాగే పట్టణ ప్రయాణాలకు అనువుగా ఉంటుంది.14-డిగ్రీల గ్రేడబిలిటీ, 49ఎన్ఎం టార్క్, హిల్ హెూల్డ్ అసిస్ట్ వంటి అగ్రశ్రేణి లక్షణాలతో ఈ ఈవీ ఆటో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ ఈవీ రద్దీగా ఉండే నగర వీధుల్లో నావిగేట్ చేయడం ఒక మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఈవీ ఆటో ఐఓటీ సామర్థ్యాలతో కూడిన అత్యాధునిక 6.2 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వస్తుంది. అలాగే వినియోగదారులకు నిజ-సమయ సమాచారంతో పాటు నావిగేషన్‌ను అందిస్తుంది. భద్రత విషయానికి వస్తే ఈ ఈవీ ఆటో మన్నికైన పూర్తి మెటల్ బాడీతో వస్తుంది. అలాగే3సంవత్సరాలవారెంటీతోపాటుఐదుసంవత్సరాలపొడగింపువారెంటీద్వారావినియోగదారులు ఆకట్టుకుంటుంది.ఈఈవీ ఆటో నిర్వహణ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది ఒకే ఛార్జ్‌పై దాదాపు 160 కిలోమీటర్ల ఆకట్టుకునే పరిధితో గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ డ్రైవర్లను ఆకర్షిస్తుంది. ఎల్ట్రా సిటీ కచ్చితంగా విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుందని గ్రీవ్స్ ప్రతినిధులు పేర్కొంటున్నారు.ద

## ఓటరన్నా..నీకు ఓటర్ ఐడి కార్డు లేదా? ఇలా చేస్తే సులభంగా మీ ఇంటికొస్తుంది




2024 లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రకటించారు. ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా, ఏప్రిల్ 19 నుంచి ఓటింగ్ ప్రారంభం కానుంది. ఫలితాలు జూన్ 4, 2024న రానున్నాయి. 17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16, 2024తో ముగుస్తుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. మీరు ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఓటరు జాబితాలో మీ పేరు ఉండాలి. లేకుంటే ఎన్నికల్లో ఓటు వేయలేరు. ఇప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ప్రభుత్వ కార్యాలయాల గుమ్మం దాకా తిరగాల్సిన పనిలేదు. ఓటరు కార్డు అవసరమైతే లేదా సవరించినట్లయితే, ప్రక్రియను ఆన్‌లైన్‌లో సులభంగా పూర్తి చేయవచ్చు. దీని కోసం మీరు గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో మీరు మీ పూర్తి సమాచారాన్ని పూరించాలి. అప్పుడు మీ ఇంటి చిరునామాకు కొత్త ఓటరు కార్డు పంపబడుతుంది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి ఆన్‌లైన్ ఓటరు ఐడీ కార్డ్‌ని రూపొందించడానికి ఆండ్రాయిడ్, మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఈ యాప్ సహాయంతో ఆన్‌లైన్‌లో ఓటరు గుర్తింపు కార్డు, సవరణలు చేసుకోవచ్చు. ముందుగా మొబైల్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయండి. తర్వాత యాప్‌ను ఓపెన్ చేయండి. ఓటరు నమోదుపై క్లిక్ చేయండి. తర్వాత ఓటరు నమోదుకు కావాల్సిన పేరు, చిరునామా, మొబైల్ నంబర్, ఆధార్ కార్డు నంబర్‌ను నమోదు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయండి. అప్పుడు మిగిలిన ప్రక్రియ బూత్ లెవల్ ఆఫీసర్ ద్వారా తనిఖీ చేయబడుతుంది. ఆ తర్వాత మీ ఇంటికి కొత్త ఓటరు గుర్తింపు కార్డు వస్తుంది. పాత ఓటర్ ఐడీని ఎలా సవరించాలి? ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పాత ఓటరు గుర్తింపు కార్డును కూడా సరిచేసుకోవచ్చు. దాని కోసం ఈ అప్లికేషన్ చివరిలో ఫిర్యాదు, రిజిస్ట్రేషన్ ఆప్షన్ కనిపిస్తుంది. మీరు ఈ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అందులో సరైన సమాచారాన్ని సమర్పించాలి. ఈ సమాచారాన్ని సమర్పించిన తర్వాత, కొద్ది రోజుల్లోనే మీ ఇంటికి కొత్త ఓటర్ ఐడీ కార్డు అందుతుంది. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ముందుగా అది ఎన్నికల సంఘం అధికారిక యాప్ అని నిర్ధారించుకోండి.

## ఎక్కడైనా, ఎప్పుడైనా ఐపీఎల్.. జియో స్పెషల్ రీఛార్జ్ ప్యాక్‌లు

ఐపీఎల్ కొత్త సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2024 సీజన్ మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానుంది. మార్చి 22వ తేదీ నుంచి ఐపీఎల్ ప్రారంభంకానుండడంతో అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఐపీఎల్ మ్యాచ్‌లో జియో ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యూజర్ల కోసం జియో ప్రత్యేక ప్యాక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రయాణంలో ఉన్న సమయంలో లేదా వైఫై అందుబాటులో లేని సమయంలో ఉపయోగపడేలా ఈ ప్లాన్స్‌ను జియో తీసుకొచ్చింది. ఇంతకీ జియో అందిస్తున్న ఈ కొత్త రీఛార్జ్ ప్లాన్స్ ఏంటి.? వాటి పూర్తి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎక్కువ డేటా లభించేలా ఈ ప్లాన్స్‌ను తీసుకొచ్చారు. రూ.667, రూ.444తో యూజర్లకు ఈ ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రూ. 667 తో రీఛార్జ్ చేసుకుంటే 90 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అయితే ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే కేవలం డేటా వోచర్‌లాగా మాత్రమే పనిచేస్తుంది. దీంట్లో వాయిస్ కాలింగ్, ఎసెమ్మెస్ వంటి ప్రయోజనాలేమీ ఉండవు. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోవాలంటే కచ్చితంగా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే మొత్తం 150 జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ పరిమితి లేకుండా డేటాను ఉపయోగించుకోవచ్చు. ఇక ఊ. 444తో రీఛార్జ్ చేసుకుంటే 100 జీబీ డేటా లభిస్తుంది. దీనికి 60 రోజుల వ్యాలిడిటీని అందించారు. ఈ ప్లాన్‌కు కూడా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఇదిలా ఉంటే జియో యాప్‌లో ఐపీఎల్ వీక్షించవచ్చు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ లేని వారు కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించారు. ఇక జియో యూజర్లు మాత్రమే కాకుండా ఇతర టెలికం యూజర్లు సైతం జియో యాప్‌లో మ్యాచ్‌లను వీక్షించవచ్చు.

స్పోర్ట్స్

# ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

## అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం



ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయుర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.


## బుమ్రా పూర్తిస్థాయి ఫిట్‌నెస్..

### ఏప్రిల్ లో ముంబయి జట్టుతో కలిసే అవకాశం

ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం వెన్నునొప్పి గాయం నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. మరో 8 రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడి విషయంలో ముంబయి మేనేజ్?మెంట్?లో ఆందోళన కొనసాగుతోంది. గత కొంతకాలంగా క్రికెట్?కు దూరంగా ఉంటున్న బుమ్రా ఈ ఐపీఎల్?లోనైనా బరిలోకి దిగుతాడా అనేది అనుమానంగా ఉంది. ఈ క్రమంలో బుమ్రా గురించి ఓ అప్డేట్ వచ్చింది. బుమ్రా ఇంకా పూర్తిస్థాయి ఫిట్?నెస్ సాధించనట్లు తెలుస్తోంది. బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి ఇంకా అతడికి క్లియరెన్స్ రాలేదు. ఐపీఎల్? తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ నేపథ్యంలో బుమ్రాపై బీసీసీఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే బుమ్రాకు క్లియరెన్స్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. దీంతో 2025 ఐపీఎల్? సీజన్?లో ప్రారంభ మ్యాచ్?లకు అతడు దూరం కానున్నాడు.అయితే ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో ముంబయి జట్టుతో కలిసే అవకాశం ఉంది. కానీ అది కూడా పక్కాగా చెప్పలేం. మొత్తానికి బుమ్రా ఎన్ని మ్యాచ్?లు మిస్ అవుతాడు? అనేది కూడా క్లారిటీ లేదు. ఇది ముంబయికి గట్టి ఎదురు దెబ్బే! గతేడాది పేలవ ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొన్న ముంబయి ఈసారి ఎలాగైనా ఛాంపియన్?గా నిలవాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలోనే కివీస్ పేసర్ ట్రెంట్ బౌల్ట్?ను వేలంలో కొనుగోలు చేసింది. బుమ్రా- బౌల్ట్ ద్వయంతో ముంబయి పేస్ బలంగా కనిపించింది. కానీ, ప్రస్తుతం బుమ్రా గైర్హాజరీ వల్ల బౌల్ట్?పైనే పేస్ భారం పడేలా ఉంది. మరోవైపు దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, అర్జున్ తెందూల్కర్ ఉన్నప్పటికీ బుమ్రా స్థాయిలో ప్రభావం చూపలేరు! కాగా, మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్?తో ముంబయి తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత వరుసగా మార్చి 29న (గుజరాత్), మార్చి 31న (కోల్?కతా), ఏప్రిల్ 04 (లఖ్?నవూ), ఏప్రిల్ 07 (బెంగళూరు) మ్యాచ్?లు ఆడనుంది. ఈ మ్యాచ్?లకు బుమ్రా ఆడేది అనుమానమే!



## సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు





భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడకుకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. ఈ పెళ్లికి భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా హాజరయ్యాడు. ధోనీతో కలిసి తను ఫొటోలు దిగాడు. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నిజానికి 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ భారత్ సాధించడంలో వీరిద్దరూ కీలకపాత్ర పోషించారు. టీమంతా కలిసి కప్పు సాధిస్తే, ధోనీనే మొత్తం క్రెడిట్ కొట్టేస్తున్నాడంటూ గతంలో పలు సందర్భాల్లో పరోక్షంగా ధోనీపై గంభీర్ విమర్శలు చేశాడు. ఆ తర్వాత వీరెప్పుడు వేదికను పంచుకోలేదు. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు లేవని ప్రచారంలో ఉంది. సోషల్ మీడియాలో వీరిద్దరి ఫాలోవర్లు అప్పుడప్పుడు ఫ్యాన్స్ వార్ కూడా చేస్తుంటారు. ఈ వేడుకకు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కూడా హాజరయ్యాడు. పెళ్లికి ముందు పంత్ తో కలిసి రైనా చేసిన డ్యాన్స్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాను ఒక ఊపాయి. తమలోని డ్యాన్సింగ్ టాలెంట్ ని వీరిద్దరూ ప్రదర్శించారని అభిమానులు మురిసిపోయారు. ఇక ధోనీ కూడా తన లోని సింగర్ ను పరిచయం చేశాడు. ప్రముఖ చిత్రం అజబ్ ప్రేమ్ కీ ఘజబ్ కహానీ లోని తూ జానేనా పాటను ఆలపించాడు. ధోనీలోని సింగింగ్ టాలెంట్ చూసి అతని అభిమానులు మురిసిపోతున్నారు. ఇక ఈ పెళ్లికి సంబంధించిన చిత్రాలు , వీడియలతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. పంత్ చెల్లెలు సాక్షి పంత్ కు సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగే ఉంది. తనను లక్షల్లో మంది ఫాలో అవుతున్నారు. పంత్ చెల్లెలు కావడంతోపాటు ట్రావెలాగ్, ట్రెండీ దుస్తులు ధరించడంతో యువతతోపాటు పలు వర్గాల ప్రజలు ఆమెను ఫాలో అవుతన్నారు. తన బాయ్ ఫ్రెండ్ అంకిత్ చౌదరీని పెళ్లి చేసుకుంది. ఇక బిజినెస్ మేన్ అయిన అంకిత్ తో తొమ్మిదేళ్లుగా ప్రేమలో మునిగి పోయింది. గతేడాది జనవరిలో లండన్ లో వీళ్లిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. దీనికి ధోనీ కూడా హాజరయ్యాడు.

## సోషల్ మీడియాలో ధనశ్రీ భావోద్వేగ రియాక్షన్



భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. 2020లో వివాహం చేసుకున్న ఈ జంట, గత 18 నెలలుగా విడివిడిగా జీవిస్తున్నట్లు తెలుస్తోంది. విడాకుల కేసు విచారణలో ఉండగానే, చాహల్ పేరు మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఆర్జే మహవాష్‌తో డేటింగ్ చేస్తున్నట్లు గాసిప్‌లు వస్తుండగా, ధనశ్రీ ఎమోషనల్ రియాక్షన్ ఇచ్చింది. బుధవారం ముంబైలో జరిగిన అభిషేక్ బచ్చన్ నటించిన బి హ్యాపీ సినిమా స్క్రీనింగ్‌కి ధనశ్రీ హాజరైంది. ఈ ఈవెంట్ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడింది. మెరూన్, తెలుపు రంగు కో-ఆర్డ్ సెట్లో స్టైలిష్‌గా మెరిసిన ఆమె, చాలా సంతోషంగా ఫోటోగ్రాఫర్లతో మాట్లాడింది. అయితే, ఆమె ముఖంలో కొంత ఆలోచనాత్మకమైన భావం కనిపించింది.ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ వీడియోలో ధనశ్రీ, "నేను చాలా భావోద్వేగానికి గురయ్యాను" అని వ్యాఖ్యానించింది. ఈ మాటలు వినగానే అభిమానులు ఆమె మనస్థితిని గమనించి, విడాకుల ప్రక్రియలో ఆమె ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి ఇది నిదర్శనమని భావించారు.ఈ ఘటనకు ముందు ధనశ్రీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో, "మహిళలను నిందించడం ఎల్లప్పుడూ ఫ్యాషన్‌లో ఉంటుంది" అని రాసిన మెసేజ్‌ను షేర్ చేసింది. ఈ పోస్ట్ ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత వచ్చింది. ఆ మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ ఆర్జే మహవాష్‌తో కలిసి కనిపించాడు. ఇది అభిమానుల మధ్య కొత్త చర్చకు దారి తీసింది. చాహల్ కొత్తగా డేటింగ్ చేస్తున్నాడా? అన్న ప్రశ్నలు విస్తృతంగా వ్యాపించాయి. దీంతో, ధనశ్రీ పెట్టిన రహస్య పోస్ట్ చాహల్‌పై వ్యంగ్యంగా ఉందని అనేక మంది భావించారు. ధనశ్రీ ఈ పోస్ట్ ఎందుకు పెట్టిందనే దానిపై రెండు విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ఇది చాహల్ కొత్త డేటింగ్ వార్తలపై ఆమె స్పందన అని అనుకుంటున్నారు. మరికొందరు, ఆమె తనపై జరుగుతున్న ట్రోలింగ్‌కు ఇదో సమాధానం అని చెబుతున్నారు. విడాకుల ప్రకటన చేసినప్పటి నుండి ధనశ్రీపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు ఆమెను నెగెటివ్‌గా చూస్తున్నారు, మరికొందరు ఆమెను సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల, ధనశ్రీ వర్మ తన మాజీ భర్త యుజ్వేంద్ర చాహల్ నుండి రూ. 60 కోట్లు జీవనభృతి (అలిమనీ)గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇది పూర్తిగా పుకారు మాత్రమే అని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు.



## సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

## బ్రూక్‌పై 2 సంవత్సరాలు నిషేధం

### దిల్లీ క్యాపిటల్స్‌కు ఎదురుదెబ్బ

దిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేయర్ హ్యారీ బ్రూక్‌కు ఐపీఎల్ కౌన్సిల్ షాక్ ఇచ్చింది. సరైన కారణం లేకుండా ఐపీఎల్ నుంచి వైదొలిగినందుకు, కొత్త నిబంధనల ప్రకారం లీగ్? నుంచి అతడిని సస్పెండ్ చేసింది. అతడిపై వచ్చే రెండేళ్లపాటు ఈ సస్పెన్షన్ ఉండనుంది. దీంతో రానున్న రెండు ఐపీఎల్ ఎడిషన్ల (2025, 2026)లో బ్రూక్ ఆడడానికి అనర్హుడు. కాగా, ఐపీఎల్ కొత్త నిబంధనల ప్రకారం సస్పెన్షన్? ఎదుర్కొన్న తొలి ప్లేయర్ బ్రూక్ కావడం గమనార్హం. ఎవరైనా ఆటగాడు వేలంలో తమ పేరు నమోదు చేసుకొని, ఏదైనా ఫ్రాంచైజీకి అమ్ముడైతే ఆ సీజన్?కు కచ్చితంగా ఆడాల్సిందే. కారణం లేకుండా టోర్నీ నుంచి తప్పుకోవడానికి వీల్లేదు. సరైన కారణాలు లేకుండా, వ్యక్తిగత కారణాలు సాకుగా చూపి టోర్నీ నుంచి వైదొలిగినట్లైతే సదరు ఆటగాడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. దీంతో వచ్చే రెండేళ్లు వేలంతోపాటు, ఐపీఎల్ టోర్నీలోనూ పాల్గొనే ఛాన్స్ ఉండదు. అయితే గాయాల బారిన పడితే మాత్రం దీని నుంచి మినహాయింపు ఉంది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ కొత్త నిబంధనలు ఇటీవల ప్రవేశపెట్టింది. వేలంలో కోట్లు వెచ్చించి భారీ ధరకు ఆటగాళ్లను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు నష్టపోకుండా ఈ రూల్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. గతేడాది జరిగిన మెగా వేలంలో ఇంగ్లాండ్ ప్లేయర్ బ్రూక్?ను దిల్లీ క్యాపిటల్స్ రూ.6.25 కోట్లకు కొనుగోలు చేసింది. అగ్రిమెంట్ ప్రకారం బ్రూక్ 2025 ఐపీఎల్??లో దిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంది. అయితే అతడు 18వ ఎడిషన్?లో ఆడటం లేదని ఇటీవల వెల్లడించాడు. గత సీజన్?లోనూ బ్రూక్ ఇలాగే పొంతన లేని కారణాలు చెప్పి ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. దీంతో వరుస సీజన్లలో ఐపీఎల్ నుంచి వైదొలిగినట్లైంది. అందువల్లే బ్రూక్?పై ఐపీఎల్? చర్యలు తీసుకుంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లాండ్ ఓటమికి బాధ్యత వహిస్తూ జాస్ బట్లర్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు.

## విశ్వేజి



## బరువు తగ్గడానికి నీటి ఉపవాసం సులువైన మార్గమా? ప్రాణాలకే ప్రమాదమా?

బరువు తగ్గాలనే కోరికతో నేటి యువత ఏం చేయడానికి అయినా సిద్ధపడుతున్నారు. తమ అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. బరువు తగ్గడానికి ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని ట్రెండ్స్ యువత ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయి. అలాంటి ఘటనే కేరళలో జరిగింది. 18 ఏళ్ల అమ్మాయి ఆన్‌లైన్‌లో చూసిన వీడియోను నమ్మి, కొన్ని నెలల పాటు నీళ్లు మాత్రమే తాగి ప్రాణాలు కోల్పోయింది. నీటి ఉపవాసం–నిజమెంత? నీటి ఉపవాసం అంటే, కొన్ని రోజుల పాటు ఆహారం మానేసి కేవలం నీళ్లు మాత్రమే తాగడం. ఈ విధానం ద్వారా వేగంగా బరువు తగ్గవచ్చని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఇది ఎంత ప్రమాదకరమో చాలా మందికి తెలియదు. కొన్ని పరిశోధనల ప్రకారం, నీటి ఉపవాసం చేయడం వల్ల శరీరంలోని కణాలు తమను తాము శుద్ధి చేసుకుంటాయి. దీన్నే 'ఆటోఫాగి' అంటారు. అయితే, ఈ ప్రయోజనాలు చాలా తక్కువ కాలం మాత్రమే ఉంటాయి. %ూశ్రీంశీ =ఝం% గ్రీన్ కార్డు ఉన్నా తరిమేస్తాం– తేల్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్..! 72 గంటలు దాటితే ప్రమాదమే! సాధారణంగా, నీటి ఉపవాసం 24 నుంచి 72 గంటల వరకు మాత్రమే చేయాలి. అంతకంటే ఎక్కువ రోజులు చేస్తే, అది ప్రాణాంతకం కావచ్చు. ఎక్కువ కాలం చేస్తే ప్రమాదకరం అని నిపుణులు చెబుతున్నారు. వాటర్ తాగడం 72 గంటలు దాటితే ఆరోగ్యానికి ప్రమాదం. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం) స్థాయిలు పడిపోతాయి. డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) వస్తుంది. రక్తపోటు, చక్కెర స్థాయిలు పడిపోతాయి. గుండె పనితీరు మందగిస్తుంది. కండరాలు బలహీనపడతాయి. కిడ్నీలు దెబ్బతింటాయి. చివరికి ప్రాణాలు కూడా పోవచ్చు. మొదటిసారి నీటి ఉపవాసం ప్రయత్నించే వారికి, బలహీనత, మైకము మరియు తక్కువ రక్తపోటు సాధారణ దుష్ప్రభావాలు తలెత్తుతాయి. ఎవరికి ప్రమాదం? నీటి ఉపవాసం 72 గంటల మించితే ఆరోగ్యానికి ప్రమాదమే. గర్భిణీ స్త్రీలు, పిల్లలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. గుండె, కిడ్నీ సమస్యలు ఉన్నవారు నీటి ఉపవాసానికి దూరంగా ఉండటం మంచిది. నీటి ఉపవాసం చేయాలనుకుంటే, ముందుగా డాక్టర్‌ను సంప్రదించాలి. క్రమంగా ఆహారం తగ్గించాలి, ఒకేసారి మానేయకూడదు. పుష్కలంగా నీళ్లు తాగాలి. ఏదైనా సమస్య వస్తే వెంటనే ఉపవాసం ఆపేయాలి.

# డయాబెటిస్ మూత్రపిండాలను దెబ్బతీస్తుందా.. ఇది ప్రాణాలకే ప్రమాదమా?



డయాబెటిస్ (మధుమేహం) నేడు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటం వలన సంభవిస్తుంది. డయాబెటిస్ మూత్రపిండాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది.. శరీరంలోని అద్భుత వడపోత వ్యవస్థ మూత్రపిండాలు: మూత్రపిండాలు మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి రక్తాన్ని శుద్ధి చేసి, వ్యర్థ పదార్థాలను, అదనపు ద్రవాలను మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. అంతేకాకుండా, ఇవి రక్తపోటును నియంత్రించడంలో, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. డయాబెటిస్ మూత్రపిండాలను ఎలా దెబ్బతీస్తుంది? డయాబెటిస్ ఉన్నవారిలో అధిక రక్త చక్కెర స్థాయిలు కాలక్రమేణా మూత్రపిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తాయి. దీనిని 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అంటారు. ఈ రక్తనాళాలు దెబ్బతినడం వలన మూత్రపిండాలు రక్తాన్ని సరిగ్గా వడపోయలేవు. ఫలితంగా, వ్యర్థ పదార్థాలు, విషపదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. డయాబెటిక్ నెఫ్రోపతీ: నిశ్శబ్ద హంతకుడు డయాబెటిక్ నెఫ్రోపతీ చాలా నెమ్మదిగా ముదిరే వ్యాధి. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అందుకే దీనిని 'నిశ్శబ్ద హంతకుడు' అని కూడా అంటారు. వ్యాధి ముదిరే కొద్దీ కాళ్ల వాపు, అధిక రక్తపోటు, మూత్రంలో ప్రోటీన్, తరచుగా మూత్రవిసర్జన, అలసట, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? డయాబెటిస్ ఉన్నవారు తమ మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం: మందులు, ఆహార నియమాలు, వ్యాయామం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలి. అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధిని మరింత వేగంగా ముదిరేలా చేస్తుంది. కాబట్టి, రక్తపోటును 130/80 %ఎఎన్త్ర% కంటే తక్కువగా ఉంచుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే పాల ఉత్పత్తులు, లీన్ ప్రోటీన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలను పరిమితం చేయాలి. అంతే కాకుండా వారానికి కనీసం 150 నిమిషాల పాటు మితమైన వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానం మూత్రపిండాల వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తాయి. మూత్రపిండాల పనితీరును తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలి. డయాబెటిస్ ,మూత్రపిండాల ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు తమ మూత్రపిండాలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. సరైన జీవనశైలి మార్పులు, క్రమబద్ధమైన వైద్య పరీక్షల ద్వారా మూత్రపిండాల వ్యాధిని నివారించవచ్చు లేదా ముదరకుండా చూసుకోవచ్చు.

## నిద్ర పట్టట్లేదా? హాయైన నిద్ర కోసం
# ఈ హెర్బల్ టీలను తాగండి!



ప్రస్తుత సమాజంలో చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఎవరైతే నిద్ర సరిగ్గా పోరో వారి ఆరోగ్యం పాడవుతుంది. వారు చురుగ్గా పనిచేసుకోలేరు. ఎక్కువకాలం నిద్రలేమి సమస్య కొనసాగితే ఆరోగ్యానికి చేటు జరుగుతుంది. కాబట్టి ఇటువంటి వారికి నిద్ర పట్టడం కోసం కొన్ని హెర్బల్ టీ లు ఎంతగానో సహకరిస్తున్నాయి. మరి వాటిని గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఈ టీ తాగితే హాయిగా నిద్ర పడుతుంది సాధారణంగా నిద్రపోకుండా ఉండాలంటే టీ తాగుతారు. అయితే మంచి నిద్ర పోవడానికి కూడా కొన్ని రకాల టీలు ఉపయోగపడతాయి. ఇవి మన మానసిక ఆందోళనను తగ్గించి, ఒత్తిడిని తగ్గించి మనకు బాగా నిద్ర పట్టేందుకు దోహదం చేస్తాయి. ప్రశాంతతను కలిగించి నిద్రను మెరుగుపరుస్తాయి. ఇక అటువంటి టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీతో హాయిగా నిద్ర గ్రీన్ టీ లో ఎల్ థియనైన్ అనే అమైనో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. గ్రీన్ టీ తాగినప్పుడు చాలా హాయిగా అనిపించి నిద్ర పడుతుంది. అయితే కెఫీన్ తక్కువగా ఉండే గ్రీన్ టీ రకాన్ని ఎంచుకొని తాగడం ఎంతో మంచిది. ఇక మనకు నిద్ర బాగా పట్టడానికి ఉపయోగపడే టీ లలో చామంతి టీ ఒకటి. చమోమైల్ టీ, లావెండర్ టీ తో హాయిగా నిద్ర ఈ చామంతి టీ ని తాగడం వల్ల కూడా ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. చమోమైల్ టీలో ఉండే ఫ్లేవర్స్ శరీరానికి హాయిని ఇస్తాయి ఇది నాణ్యమైన నిద్ర పట్టడానికి ప్రతి ఒక్కరికి సహకరిస్తుంది. ఇక ప్రశాంతమైన నిద్రపోవడానికి లావెండర్ టీ కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనివల్ల మన నిద్రలో నాణ్యత పెరుగుతుంది. ఈ టీ తాగినట్లయితే మన శరీరం చాలా రిలాక్స్ అవుతుంది. ఆందోళన తగ్గుతుంది. గిన్ సెంగ్ టీ గిన్ సెంగ్ టీ.. ఈ టీలో అడాప్టేజన్ కాంపౌండ్స్ ఎక్కువగా ఉంటాయి.. ఇవి మన శరీరంలో హార్మోన్ల అసమతుల్యతను తగ్గిస్తాయి. ఇవి మనం ప్రశాంతంగా నిద్రపోవడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ గిన్ సెంగ్ టీ బ్యాగులు మార్కెట్లో బాగానే లభ్యమవుతున్నాయి. త్వరలో నక్కతోక తొక్కి సంపన్నులయ్యే రాశులు వీరే.. రాసి పెట్టుకోమన్న రాహువు! వలెరియన్ మొక్క వేరుతో చేసిన టీ ఇక మనకు ప్రశాంతంగా నిద్ర పట్టించే టీ లలో వలేరియన్ మొక్క వేరుతో చేసే టీ ఒకటి. వలేరియన్ మొక్క వేరులో చాలా ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి నిద్రలేమి సమస్యను తగ్గిస్తాయి. ఈ టీ తాగడం వల్ల నిద్ర మెరుగుగా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి నాణ్యమైన నిద్రకు ఈ టీ ఎంతగానో సహకరిస్తుంది.

## మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!

ఇటీవల కాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఉదయం పూట టీ తాగే విషయంలో చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తేయాకుతో తయారుచేసిన టీ కి బదులు శంఖు పూల టీ, మందార పూల టీ, తులసి ఆకుల తో టీ, గ్రీన్ టీ, బ్లూ టీ, లెమన్ టీ ఇలా రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ప్రస్తుతం మనం మందార పూలతో తయారుచేసే టీ లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మందార చెట్టు రకరకాల రంగులతో రకరకాల సైజులలో పూస్తుంది. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మందార పువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడంవల్ల ఇది మన శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. %ూశ్రీంశీ =ఝం% రేపటినుండి ఈ రాశులవారికి జాక్ పాట్.. వెలిగిపోతారన్న సూర్యుడు మందార పూల టీతో యవ్వనంగా మందార పూల టీ తాగితే మన చర్మం వృద్ధాప్య సంకేతాలను ఇది తగ్గిస్తుంది. శరీరాన్ని డిహైడ్రేడ్ కాకుండా మందార పూల టీ కాపాడుతుంది. మందార పూల టీ ని తాగడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు కూడా తగ్గుతారు. ఇక మందార పూల టీని తయారు చేసే విధానానికి వచ్చినట్లయితే మందార పువ్వులను బాగా ఎండబెట్టి ఆ ఎండిన పూలను పక్కన పెట్టుకోవాలి. మందార పూల టీ తో బరువుకు చెక్ నీటిని బాగా మరగపెట్టి అందులో ఎండిన మందార పూలను వేసి మరిగించాలి. ఇక మందార పువ్వుల టీ ని తయారు చేయడానికి ఎండిన పువ్వులనైనా, తాజాగా ఉన్న పువ్వులనైనా వాడవచ్చు. ఈ పూల టీని తాగితే బరువు కూడా తగ్గుతారని ఎన్నో అధ్యాయాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనిని ఒక హెర్బల్ టీ గా చెప్తారు. ఈ టీతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. మందార పూల టీ తో డయాబెటిస్, బీపీ కంట్రోల్ మందార పూల టీతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది.

## మార్కెట్

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!



న్యూఢిల్లీ : బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమియం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రా యంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

### 3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం

### రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం




న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025–26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట. 2027కల్లా 10 శాతం..రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు. మరికొన్నింటిలో.. వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.ఖ

# సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం

### అవినీతికి పాతరేయకుండా పెద్దపీట వేస్తా

### సిఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు



విజయవాడ : లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్ తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి ఆదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని' సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

# సుంకాలపై రణమా.. శరణమా?

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన నాటినుండీ దూకుడుగా వ్యవహరిస్తూ వాణిజ్య భాగస్వామ్య దేశాలు దిగుమతి సుంకాలు భారీగా తగ్గించకపోతే అమెరికా కూడా దీటుగా ప్రతీకార సుంకాలు విధిస్తుందని బెదిరించడం అనేక దేశాలకు కలవరం కలిగిస్తోంది. అమెరికాను మళ్ళీ గొప్పదేశంగా, ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తామని ట్రంప్ చెప్పడం శ్వేత జాతీయులకు, ఎలాన్‌మస్క్ వంటి ఆయన మద్దతుదారులకు శ్రవణ పేయంగా ఉన్నా సుంకాలపోరు వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తుందేమోనని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ట్రిలియన్ డాలర్ల ద్రవ్యలోటులో ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం కూడా సమస్యలతో సతమతమవుతున్నది. అమెరికాలో ఆదాయపు పన్ను శాఖను అంతర్గత రెవెన్యూ శాఖగా వ్యవహరిస్తారు. ఇప్పుడు విదేశీ రెవెన్యూ శాఖను ఏర్పరచి విదేశీ కంపెనీలు, వాణిజ్య సంస్థలనుండి సుంకాల పెంపుద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించి అమెరికా ఆర్థిక శక్తిని పెంచుతామని ట్రంప్ అంటున్నారు. ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలకు అమెరికా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్‌గా వుంది. అయితే ఇలా ఎగుమతులు చేస్తున్న దేశాలు అమెరికా నుండి వచ్చే వస్తువులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తూ ఆదాయం పొందుతూ, లాభపడుతూ సొంత పరిశ్రమలను కాపాడుకుంటూ అమెరికాకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ఎగుమతిదార్ల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నాయని ట్రంప్ ధ్వజమెత్తుతున్నారు. వివిధ దేశాల నుండి వచ్చే వివిధ రకాల వస్తువులపై వేర్వేరు సుంకాలు విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధమే అయినా ట్రంప్ ఖాతరు చేయడం లేదు. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాలు విధించడం ద్వారా తమ సొంత పరిశ్రమలను రక్షించుకునే వెసులుబాటు ఉండేది. ఆదిలో ధనికదేశాలు వీటిని అంతగా పట్టించుకోలేదు. వర్ధమాన దేశాలలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావడం, రుణసౌకర్యాలలేమి, వడ్డీరేట్లు అధికంగా ఉండటం, కార్మికుల ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వస్తూత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండి సంపన్న దేశాలతో పోటీపడలేవు. అందుకే గతంలో గాట్, ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో బడుగు దేశాలకు అధిక దిగుమతి సుంకాలు విధించుకునే వెసులుబాటు కల్పించాయి. యాంత్రీకరణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సంపన్న దేశాల వస్తూత్పత్తి వ్యయం తక్కువ గనుక ధనిక దేశాలతో పేదదేశాలు పోటీపడలేకున్నాయి. వ్యవసాయేతర వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా తగ్గించాలని, లేదంటే ఆయా దేశాలపై దీటుగా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కే మిగులు ఉన్నందున మన దేశం అమెరికాకు అవసరమైన మరిన్ని వస్తువులను ఎగుమతి చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయవలసి వుంది. ఎగుమతులు పెరగాలంటే అమెరికా సుంకాలు సముచితంగా ఉండాలి. భారత్ దిగుమతి సుంకాలు ఎక్కువగా విధిస్తున్నందున దానికి దీటుగా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో ఉభయతారకమైన రీతిలో సంస్కరణలు చేపట్టి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 2015 నుండి నాలుగైదు శాతం, వ్యవసాయేతర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు 15% పెరిగాయి. అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వాణిజ్యం పెరిగింది. ఏప్రిల్, డిసెంబర్‌లో 45 బిలియన్ల వాణిజ్యం జరిగింది. భారత్‌కు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం, ఐటి సేవల ఎగుమతులు పెరిగాయి. భారత్ 17 శాతం దిగుమతి సుంకాలు విధిస్తుండగా, అమెరికా విధిస్తున్నది 3.3 శాతం. 60 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో అమెరికా తదితర దేశాలకు 30 బిలియన్ స్మార్ట్ ఫోన్‌లే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. అమెరికా గనుక భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచితే మందులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల ధరలు పెరిగి పోటీకి నిలవలేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడం, లే ఆఫ్‌లు, పాక్షిక నిరుద్యోగానికి దారితీయవచ్చు. సానబట్టిన వజ్రాలు, శుద్ధిచేసిన చమురు ఉత్పత్తులు, వాటిలో వాడేందుకు దిగుమతులు ఎక్కువ గనుక పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. అమెరికా నుండి మరింత ముడిచమురు కొనుగోలుపై చర్చలు జరుగుతున్నాయి. ఖరీదైన హార్లీ దేవిడ్సన్ మోటార్ సైకిళ్ళు, బోర్బన్ విస్కీ దిగుమతులపై ప్రధాని మోడీ పర్యటనకు ముందే మన దేశం సుంకాలు తగ్గించి అమెరికాను ప్రసన్నం చేసుకుంది. అమెరికాకు భారత్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఎక్కువ గనుక వాటిపై దిగుమతి సుంకాలు పెంచితే భారత్‌కు నష్టం. అమెరికా పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలైన ఇవై, ఆక్సెంచర్, ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్, జైన్ ప్యాక్ట్ తదితర కంపెనీలలో వేలాది మంది భారతీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె నగరాల్లో, అమెరికాలోని వివిధ నగరాలలో పని చేస్తున్నారు. భారత్ ఐటి ఇంజనీర్ల సామర్థ్యంపై అమెరికా కంపెనీలకు కొండంత నమ్మకముంది. న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, వర్జీనియా సహా పలు రాష్ట్రాలు, నగరాలలో వేలాది మంది భారతీయులు పని చేస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఎంతో దోహదపడుతున్నారు. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, సూపర్ అధ్యక్షుడిగా పేరొందిన అమెరికా పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ భారత్‌లో వాణిజ్య విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కువ వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలలో 3.3 ట్రిలియన్లతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 2.6 ట్రిలియన్లు, జర్మనీ 1.5 ట్రిలియన్ల వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాయి. నెదర్లాండ్స్, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, భారత్, హాంకాంగ్, దక్షిణ కొరియాలది ఆ తర్వాత స్థానం. వాటికి కస్టమ్స్ సుంకాలను పెంచే శక్తి వుంది. అమెరికా 180 దేశాల నుండి వివిధ వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. అందువల్ల దిగుమతి సుంకాలు పెంచుతామని ట్రంప్ చేసే హెచ్చరికల అమలు సాధ్యం కాకపోవచ్చు. ఈలోగా బెదిరింపుల ద్వారా కొంతైనా ఫలితం సాధించాలని ట్రంప్ ఎత్తుగడ. సేవల ఎగుమతులపై ట్రంప్‌కు అంత పట్టింపులేదంటున్నారు. మన దేశం నుండి మందులు ఔషధాలు, టెలికాం, ఎలక్ట్రానిక్, జౌళి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, కంప్యూటర్లు, ఆటో విడిభాగాలు, జౌళి వస్త్రాల తయారీ యంత్రాల ఎగుమతులు ఎక్కువ. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి అమెరికాలో లేనందున వాటి దిగుమతులు తప్పవు. పూర్తిగా తయారైన వాహనాలపై ప్రస్తుతం భారత్ విధిస్తున్న 125 శాతం సుంకాన్ని 20 శాతానికి తగ్గించాలని అమెరికా డిమాండ్. అలా చేస్తే ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులకు మేలు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల పోరు, వాణిజ్య యుద్ధాలకు సదా సంసిద్ధమని, వెనక్కు తగ్గేది లేదని చైనా ఇప్పటికే స్పష్టం చేసింది. మెక్సికో, కెనడా, చైనా తదితర దేశాలు కూడా ప్రతీకార సుంకాలు విధించాయి. భారత్ కూడా భారీగా సుంకాలు విధిస్తున్నందున దీటుగా చర్యలుంటాయని, మినహాయింపు లేదని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మన వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ హుటాహుటిన అమెరికా వెళ్లి వాణిజ్య మంత్రితో, అధికారులతో వారం రోజులపాటు చర్చలు జరిపి వచ్చారు.

# నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే

### కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కలేదు

### రాబోయే 20 ఏళ్లలో ఎపి స్వర్ణయుగం సాధిస్తుంది

### పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు

పిఠాపురం : పిఠాపురం ప్రజలు, జన సైనికులకు రుణపడి ఉన్నామని జనసేన ముఖ్యనేత, ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన 'జయ కేతనం' సభలో నాగబాబు మాట్లాడుతూ.... 'నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం. నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటులు ఎన్నో కలలు కన్నారు. మరో 20 ఏళ్ల వరకు జగన్ కలలు కంటూనే ఉండాలని నా సలహా అంటూ చలోక్తులు విసిరారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు జనసేన 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.అధికారం వచ్చింది కదా అని నేతలెవరూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ క్రమశిక్షణ కలిగిన నేత. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఆయన ఎదుర్కొన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తామని పవన్‌కు ముందే తెలుసు. రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం చూడబోతోంది. పదవులు వచ్చినా, రాకపోయినా ఆయనకు సేవలు చేస్తాం. ప్రజలు బాగోగులు చూసే వ్యక్తి పవన్. అడగకుండానే వరాలు ఇచ్చేది వ్యక్తి పవన్. జనసేనకు ప్రాణవాయువు కార్యకర్తలు, వీర మహిళలు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని' చెప్పారు.ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్. అలాంటి ఒక గొప్ప వ్యక్తిగా కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలి. వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. దేవుడు అడిగితేనే వరాలిస్తాడు.. కానీ, ఆయన అడగకుండానే వరాలిస్తారు. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్‌కు కృతజ్ఞతలు. జనసైనికుడిని అని చెప్పుకొనేందుకు గర్వ పడుతున్నా. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ' అని నాగబాబు అన్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా 12 ఏళ్ల జన సేన ప్రస్థానంపై ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని వేదికపై ప్రదర్శించారు. జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు భారీగా తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలను పార్టీ వర్గాలు ఏర్పాటు చేశాయి. ఒక్కో గ్యాలరీలో సుమారు 2,500 మంది కూర్చొనేలా సిద్ధం చేశారు. అయినా భారీగా కార్యకర్తలు తరలిరావడంతో సభా ప్రాంగణం బయటే పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు నిలిచిపోయారు.

# స్థానిక భాషలకు హిందీ ఎసరు

విద్య ఉమ్మడి జాబితా అంశం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా భాషా విధానాన్ని అమలు చేయడం ఫెడరల్ వ్యవస్థకు సవాల్‌గా పరిణమి స్తుంది. 2020 జాతీయ విద్యా విధానం కింద త్రిభాషా సూత్రాన్ని అమలు చేయరాదని తమిళ నాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా ఆ రాష్ట్రానికి సర్వశిక్షా అభియాన్ కింద నిధులు రావడం ఆగిపోయింది. త్రిభాషా విధానాన్ని అనుసరించడం కంటే, రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషల అభివృద్ధికి కట్టుబడే స్వేచ్ఛ కలిగి ఉండడం, మరింత ప్రయోజనకరం. ఉదాహరణ కు కేరళ ప్రభుత్వం హిందీని రుద్దడం కంటే, మలయాళం, ఇంగ్లీషు, విద్యార్థి ఎంచుకున్న మరో భాషా బోధనపై దృష్టి పెడుతోంది. తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె పార్టీ అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ ఫిబ్రవరి 27న సోషల్ మీడియాలో ఓ పోస్ట్‌లో హిందీ భాషను ప్రోత్సహించాలన్న కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల చాలా ప్రాచీన భాషలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందీ భాషను ప్రోత్సహించాలన్న విధానం భోజ్‌పురి, మైథిలి, అవథ్, బ్రిజ్, బుందేలి, గర్వాలి, కుమావోని, మగాహి, మార్వారీ, మాల్వి, చత్తీస్ గఢి, సంతాలి, అంజిక వంచి ఉత్తరభారత భాషలను చంపివేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ హిందీ విధానం వల్ల అనేక ప్రాంతీయ, జాతిపరమైన భాషలు, మాండలికాలు కూడా ముఖ్యంగా ఈశాన్య భారతంలో కనుమరుగైపోతున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ ఈశాన్య భారతంలో తూర్పున ఉన్న రాష్ట్రం. గొప్ప సంస్కృతి, వారసత్వం, అందమైన భాషలు, మాండలికాలు మాట్లాడే తెగలకు నెలవు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఇంగ్లీషు, హిందీ అధికారిక భాషలుగా మారిపోయాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని యువతరం హిందీలో చాలా నిష్ణాతులుగా తయారయ్యారు. కానీ, తమ మాతృభాషలను మరచిపోయారు. చాలా అరుదుగా మాట్లాడుతున్నారు. ఇక నాగాలాండ్ ప్రజలకు హిందీ భాష అంటే ఏమిటో తెలియదు. నాగాలాండ్‌లో వందలాది స్థానిక, ప్రాంతీయ భాషలు ఉన్నాయి. అక్కడ హిందీ వాడకాన్ని ప్రోత్సహించడం స్థానిక భాషల అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ముఖ్యంగా విద్య, ప్రభుత్వ కమ్యూనికేషన్ రంగాలలో స్థానిక భాషల ప్రోత్సాహం తగ్గిపోయింది. దీంతో యువతరం స్థానిక భాషలు మాట్లాడడం లేదు. ఫలితంగా ఆ భాషల మనుగడకే ముప్పు ఏర్పడింది. నాగాలాండ్‌లో ఇంగ్లీషు ప్రధానంగా ఉపయోగిస్తున్నా.. హిందీ వినియోగంచాలని ఒత్తిడి కారణంగా స్థానిక భాషలు మాట్లాడేవారు తగ్గిపోతున్నారు. ఈశాన్య భారతదేశంలోని భాషా వైవిధ్యం ఆ ప్రాంతం ప్రత్యేకత. ఆ ప్రాంతంలో పని చేస్తున్న భాషా శాస్త్రవేత్తలు, పరిశోధకులు తక్కువగా తెలిసిన, అరుదుగా పరిశోధనలు జరిగిన కొన్ని భాషలను నమోదు చేశారు. సిఐఐఎల్ వంటి సంస్థలు చిన్నభాషలను గుర్తించి రికార్డు చేయడంలో కీలక పాత్ర పోషించాయి. అయినా, నమోదు చేయాల్సిన భాషలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఆ కృషి జరగని పక్షంలో భాషా సంపద, విలువైన పదజాలం త్వరలోనే నశించిపోతుంది. ఈ భాషలకు ఎదురవుతున్న ముప్పు, ఇవి కనుమరుగవడానికి దారితీసే కారణాలు మనకు బాగా తెలుసు. ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానాలు, జనగణనకు సంబంధించి భారత జనాభా లెక్కలు నిర్వహించే సంస్థల పాత్ర, స్థానిక సామాజిక –రాజకీయ పరిస్థితులు, ఈ ప్రాంతంలో ఇతర భాషల పట్ల పెరుగుతున్న మోజు, ఆధిపత్య భాషలలో హిందీ ఒకటిగా మారడం ఇవన్నీ ఇక్కడి భాషకు ముప్పు కలిగించే పరిస్థితికి దోహదపడుతున్నాయి. ఈశాన్య భారతం గొప్ప వైవిధ్యభరితమైన ప్రాంతం, చక్కటి భాషా ప్రకృతికి నెలవు. ఈ గొప్ప వారసత్వ సంపద క్రమక్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. ఈశాన్యంలో దాదాపు 43 భాషలు అంతరించిపోయే స్థితిలో ఉన్నాయి. వీటిలో మణిపూర్‌లోని పురుమ, తారావ్, మిజోరాంలోని బావ్మ్, రాల్టే వంటి అరుదుగా మాట్లాడే భాషలు ఉన్నాయి. పురుమ్, తారావ్ భాషలను మాట్లాడే వారు 800 మందికన్నా తక్కువగా ఉండగా, కొయిరెంగ్ భాషను మాట్లాడేవారు 2 వేల మంది కంటే మించిలేరు. ఈశాన్య రాష్ట్రాలలో ఇంగ్లీషు, హిందీ భాషలను విస్తృతంగా ఉపయోగించడం, యువకులను ఆ భాష పట్ల ఆకర్షించేటట్లు చేయడమే స్థానిక భాషలు అంతరించిపోవడానికి ప్రధాన కారణం.. అరుణాచల్‌ప్రదేశ్‌లో హిందీకి మంచి ప్రచారం కల్పించడం, నాగాలాండ్‌లో ఇంగ్లీషు భాగా ప్రాచుర్యం పొందడం కూడా ఆ స్థానిక భాషల పెరుగుదలకు కారణమవుతోంది. మణిపూర్, త్రిపుర వంటి రాష్ట్రాలలో మణిపురి, బెంగాలీ భాషలను ఉపయోగిస్తుండగా, మేఘాలయ ఖాసీ, ప్నార్, గారో వంచి భాషలను ఉపయోగిస్తాయి. మొదటి నుంచి ఈ రెండు భాషలకు ప్రాధాన్యం ఇచ్చే రెండు పాఠశాలలు ఉండడం విశేషం. మిషనరీ స్కూళ్లు, కాన్వెంట్ స్కూళ్లు, ప్రైవేటు స్కూళ్లలో ఇంగ్లీషు మీడియంలోనే బోధన ఉంటుంది. ఇక కేంద్రీయ విద్యాలయాలలో హిందీ మీడియంలోనే బోధిస్తారు. 8 ఈశాన్య రాష్ట్రాలలో దేశం ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనాభా తక్కువ, భౌగోళికంగానూ చిన్నవే. అయితే భాషా, జాతి వైవిధ్యం చాలా ఎక్కువగా ఉంది. ఎందుకంటే.. ఈ ప్రాంతాలు అంతర్జాతీయ సరిహద్దుల చుట్టూ ఉన్న భాషల మధ్య అస్పష్టమైన భాషా సరిహద్దులతో గుర్తింపు పొందాయి. సామాజిక %-% సాంస్కృతిక, రాజకీయ ప్రాతిపదికన ప్రసంగ రూపాలు చాలా భిన్నంగా ఉంటాయి.

# ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలు : బిజెపి ఎంపి లక్ష్మణ్

ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరుతో తమిళ నాడు లో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలాంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు.

## టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమిపూజ

కర్నూలు : పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ మజారా కన్నికదిన్నె గ్రామం వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి, టీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తి పాటి నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెద్దం శేఖర్ బాబు, పీడీ ఉమాదేవి, ఆర్డీవో భరత్ నాయక్, ఎమ్మార్వో రమేష్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, బత్తిన వెంకట్రాముడు, సాంబశివరెడ్డి తుగ్గలి నాగేంద్ర తదితరుల పాల్గొన్నారు.

## సమసమాజానికి దిక్సూచి కార్ల్ మార్క్

కార్ల్ మార్క్ 1883 మార్చి 14న మరణించారు. మార్చి 17న లండన్‌లోని హైగేట్లో మార్క్ సమాధి దగ్గర ఆయన జీవనసహచరుడు ఏంగెల్స్ ప్రసంగిస్తూ డార్విన్ ఏ విధంగా జీవప్రకృతి అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారో సరిగ్గా అదే విధంగా మార్క్ మానవ చరిత్ర అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారు%ొ% మార్క్ పేరు యుగయుగాల వరకు సజీవంగా వుంటుంది. ఆయన కృషి చిరస్థాయిగా వుంటుంది అని చెప్పిన మాటలు అక్షర సత్యాలు. మార్క్ 141వ వర్ధంతికి ఒక వ్యాసం రాయాలని కార్ల్ మార్క్ పేరును బింగ్ సెర్చ్‌లో చూస్తే 1 కోటి 55 లక్షల ఫలితాలు వచ్చాయి. ఇతర ప్రముఖులకు అందనంత ఎత్తులో మార్క్ ఉన్నాడు. 141 సంవత్సరాల తర్వాత కూడా ప్రపంచం అంతా చర్చిస్తున్న అత్యంత ప్రభావశీల వ్యక్తిగా కొనసాగుతున్నాడు. ఈ వెతుకులాటలో మరో పుస్తకం కనిపించింది. మార్క్ ఇండియాకు వచ్చారు (%మీుతీఞ ఎశీఎవంశ్ శీ ×అుఞు%) అన్న పేరు ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని 1975లో మనోహర్ బుక్ సర్వీసెస్ వారు ప్రచురించారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పిసి జోషి, కె దామోదరన్‌లు సంయుక్తంగా సుదీర్ఘమైన ముందుమాట రాశారు. ఈ ముందుమాట లోరెండు ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. మొదటిది మార్క్ జీవించి ఉన్న కాలంలోనే ఆయనతో కలకత్తాకు చెందిన తొలి సోషలిస్టు భావజాలికులు నెలకొల్పుతున్న సంబంధాల ప్రస్తావన ఆశ్చర్యపరిచింది. మార్క్ సారథ్యంలో 1866లో ప్రారంభమైన ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్‌లో భారతదేశపు విభాగాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించమని కోరుతూ ఈ కలకత్తా మిత్రులలో ఒకరు లేఖ పంపించారు. 1871 ఆగస్టు 15న జరిగిన ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్‌లో ఆ లేఖను చర్చించినట్లు మినిట్స్‌లో పేర్కొన్నారు. ఈ విభాగం ఏర్పాటుకు అనుమతిస్తూ, స్వయం పోషకంగా వుండాలని, స్థానికులను సభ్యులుగా చేసుకోవాలని సలహా ఇచ్చినట్లు మినిట్స్‌లో వున్న దానిని ముందుమాటలో ఉటంకించారు. అంతేకాదు 1871 ఆగస్టు 19న 'ది ఈస్ట్రన్ పోస్టు నెంబరు 151' లో ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్ సమావేశంపై ప్రచురించిన వార్తలో కలకత్తా నుంచి అందిన ఉత్తరంలోని కొన్ని భాగాలను ఉటంకిస్తూ వచ్చిన వార్తను యథాతథంగా మన ముందుంచారు. అధికారయుతంగా ఇంత సమాచారం దొరికినప్పటికీ కలకత్తా బృందం పేర్లు మాత్రం రికార్డులలో కనిపించలేదని ముందుమాటలో రాశారు. రెండో అంశం : సోవియట్ విప్లవం తర్వాత మార్క్, ఎంగెల్స్, లెనిన్ రచనలు చాలా వచ్చాయి. కాని, రష్యన్ విప్లవానికి ముందే 1912లో ఉత్తర భారతదేశానికి చెందిన హరదయాళ్, కేరళకు చెందిన రామకృష్ణ పిళ్ళైలు మార్క్ జీవిత చరిత్రలు రాశారు. ఆ రెండు పుస్తకాలను ఇందులో ప్రచురించారు. మార్క్ జీవించివున్న కాలంలో, రష్యన్ విప్లవం జరగడానికి ముందుగానే ఇలా మార్క్ భారతదేశానికి వచ్చిన అపురూపమైన విషయాలను ఈ పుస్తకం వెల్లడిస్తుంది. రష్యన్ విప్లవ ప్రభావం మన దేశంలో జరుగుతున్న జాతీయోద్యమం మీద గొప్ప ప్రభావాన్ని చూపించింది. మార్క్ భావజాలం, రష్యన్ విప్లవ ప్రభావంతో జాతీయోద్యమంలో భాగంగా 1920లో కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడింది. 1923లోనే తొలి మే దేను మద్రాసులో సింగార వేలు నిర్వహించి, ఎర్రజెండాను మొదటిసారి ఎగురవేశారు. వివిధ ప్రాంతాల్లో వున్న కమ్యూనిస్టులు 1925లో కమ్యూనిస్టు పార్టీగా సంఘటితం అయ్యారు. కార్మిక సంఘాలతోపాటు వివిధ ప్రజా సంఘాలను నిర్మించి జాతీయోద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తరింపజేశారు. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమానికి సారథిగా గుర్తింపు పొందినా ఈ ప్రజా సంఘాల ఉద్యమాల ఒత్తిడితోనే గాంధీజీ సహాయ నిరాకరణ నుంచి పూర్ణ స్వరాజ్యానికి, ఉప్పు సత్యాగ్రహం పేరుతో శాసనోల్లంఘనకీ అంతిమంగా సాధించడం లేదా మరణించడం నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పూనుకున్నారు. ఈ ప్రజా ఉద్యమాల వెనుక మార్క్ భావజాలం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. భారతీయ గ్రామీణ వ్యవస్థ ప్రత్యేకతలను, కులవ్యవస్థ పాత్రను విశ్లేషించే వ్యాసాలు రాశారు. అవి నేటికీ అపురూపమైన రచనలుగానే ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికల్లో కమ్యూనిస్టులు ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన క్రమంలో మార్క్ భావజాలం దేశప్రజలలో పొందిన విశేష ఆదరణకి తార్కాణంగా నిలుస్తుంది. తెలుగు రాష్ట్రాలలో మార్క్ భావజాలం రాజకీయరంగాన్నే కాదు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక పరిణామాలను తెచ్చింది. 1990 దశకంలో మార్క్‌కు గ్రహణం పట్టినట్లు అనిపించింది. సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు కనుమరుగు కావడంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మార్క్ భావజాలానికి కాలం చెల్లిందని ప్రకటించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ చిరస్థాయిగా వుంటుందని ప్రచారం చేశారు. ఈ ప్రచారం మూణ్ణాల ముచ్చ టే అయింది. 2008 నుండి పెట్టుబడిదారీ దేశాలు ఒక దాని తర్వాత మరొకటి చివరికి అన్నీ సంక్షోభంలో కూరుకుపోయా యి. ఉద్దీపనల చిట్కాలు వాటిని గట్టెక్కించలేకపోతున్నాయి. దాంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు బుర్రలు గోక్కుంటున్నారు. పెట్టుబడి చలనసూత్రాల కోసం మార్క్ రచనలే శరణ్యం అంటున్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా మార్క్ రచనల అధ్యయనం విస్తారంగా పెరిగింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంపద కేంద్రీకరణ అనివార్యం అని అదే స్థాయిలో పేదరికం, దారిద్ర్యం మరొక చోట పేరుకుపోతుందని మార్క్ చేసిన విశ్లేషణ నేటి అంతరాల ప్రపంచం తిరుగులేని వాస్తవంగా నిరూపిస్తున్నది. ఈ నేపథ్యంలో 10 సంవత్సరాలు పైబడిన మోడీ పాలనను పరిశీలన చేసుకోవాలి.



## చిరంజీవికి మరో అరుదైన గౌరవం

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూకే ప్రభుత్వం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకుపైగా సినీ రంగానికి ఆయన చేస్తున్న విశేష సేవలకుగాను జీవిత సాఫల్య పురస్కారం అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న ఈ అరుదైన గౌరవాన్ని యూకే పార్లమెంటులో చిరంజీవి అందుకోనున్నారు.



## 100 పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించిన హీరోనాని

నాని ఏపీ 2024 ఎలక్షన్స్ తర్వాత హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్ రేట్ అనే పదం బాగా వినిపించింది. పవన్ కళ్యాణ్ పార్టీ పోటీ చేసిన 21 స్థానాలలో గెలుపొందడంతో ఈ పదం ఎక్కువగా వినిపించింది. నిజంగా ఇది ఒక అద్భుతం. అయితే ఇలాంటి స్ట్రైక్ రేట్ దర్శకుల విషయానికి వస్తే రాజమౌళి, అనీల్ రావిపూడి సాధించారు. ఇక నిర్మాతగా హీరో నాని ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. హీరోగా మంచి ఇమేజ్ ఉన్న నాని వాల్ పోస్టర్ బ్యానర్ స్థాపించి నాని నిర్మాతగా మారాడు. తన అభిరుచికి తగిన కథల్ని ఎంచుకొని కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నారు. 'అ' లాంటి కథని తెరపైకి తీసుకొచ్చి తనలో ఎంత దమ్ముందో నిరూపించాడు. ప్రశాంత్ వర్మ అనే దర్శకుడిని అ సినిమాతో పరిచయం చేసి ఇండస్ట్రీకి ఓ మంచి దర్శకుడిని కూడా అందించాడు. ఇక నాని నిర్మాణంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు కమర్షియల్ గా మంచి విజయాల్ని అందించాయి. శైలేష్ కొలను అనే దర్శకుడు ఈ సినిమాలతో తనలోని సత్తా చూపించాడు. ఇక త్వరలో హిట్ 3 చేయబోతున్నాడు. దానికి ముందు కోర్ట్ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు నాని .పరిమిత వనరులతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తుంది. సినిమాపై ఎంత నమ్మకం ఉంటే రెండు రోజుల ముందే నాని ప్రీమియర్స్ వేస్తాడు. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 కూడా చూడకండి అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు నాని. ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇస్తారు.అయితే కోర్టు హిట్ అయింది కాబట్టి సరిపోయింది కాని లేదంటే నానిని సోషల్ మీడియాలో గట్టిగా ట్రోల్ చేసేవారు. ఆ ప్రభావం 'హిట్ 3' పై కూడా ఉండేది. ఏది ఏమైన వరుసగా నాలుగు విజయాలతో నిర్మాతగా 100 స్ట్రయిక్ రేట్ సాధించాడు నాని. ఈ సినిమాలన్నీ ఒక ఎత్తు. రాబోతున్న హిట్ 3 మరో ఎత్తు అని చెప్పాలి. ఇక చిరంజీవి శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న సినిమాకు కూడా నాని సమర్పకుడు కాగా,ఈ సినిమాతో మరో హిట్ నాని తన ఖాతాలో వేసుకుంటాడని అంటున్నారు.

## వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ

ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్ దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్ధతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు.అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను. ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడాల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.





## మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న

### చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక

ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటికప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మి శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్

కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. : సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స నుు ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్స ను ప్రమోట్ చెయ్యొద్దు అంటూ అవేర్న్ చేస్తున్నారు కొందరు. అలానే సుప్రీత కూడా బెట్టింగ్ యాప్స ను ప్రమోట్ చేయకండి అంటూ ఓ వీడియో చేసింది. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స ను ప్రమోట్ చేస్తున్నారు. నేను కూడా గతంలో చేశాను ఇప్పుడు మానేశాను అని తెలిపింది. ఎవ్వరూ బెట్టింగ్ యాప్స ను నమ్మకండి. ఈజీ మనీకి అలవాటుపడకండి. బెట్టింగ్ యాప్స ను డిలీట్ చేయండి అంటూ వీడియో చేసింది. అలాగే ఆమె తల్లి సురేఖ వాణి కూడా ఓ వీడియో చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com